కరీంనగర్ వార్త
శనివారం ౦౬, ఆగస్టు 2022 | 16 పేజీలు

## మహాశక్తి ఆలయంలో వరలక్ష్మి వ్రత వేడుకలు



2లో...

# ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

- ఏడాదికి నాలుగుసార్లు అవకాశం
- అందుబాటులో కొత్త ఎలక్ట్రోరల్ ఫారాలు
- ఎన్నికల సంస్కరణలు అమల్లోకి
- ఓటర్‌కు ఆధార్ అనుసంధానం స్వచ్ఛందం

2 లో..



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఓటరు జాబితా నమోదు ప్రక్రియలో ఎన్నికల సంఘం పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఓటరు జాబితాలో బోగస్ ఓటర్లు లేకుండా చెక్ పెట్టేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఇకపై ఏడాదిలో నాలుగుసార్లు ఓటరు నమోదుకు అవకాశం కల్పించింది. బోగస్ ఓటర్లు, డబుల్ ఓటర్లు లేకుండా ఇప్పటికే పలు చర్యలు చేపట్టిన ఎన్నికల సంఘం ఇకపై ఏడాదిలో నాలుగు సార్లు ఓటరు నమోదుకు అవకాశం కల్పించింది. ఓటర్ల జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు వీలుగా ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఆధార్ కార్డుతో అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభించింది. కాగా ఈ ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛంధమేనని ఎన్నికల సంఘం ప్రకటించింది. 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరినీ ఓటరు జాబితాలో చేర్చేలే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు బూత్‌స్థాయి అధికారుల (బిఎల్‌వో) లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ కొద్ది రోజుల క్రితం సమావేశమైన విషయం తెలిసిందే.. కొత్త ఓటర్ల నమోదుకు కొత్త ఎలక్ట్రోరల్ ఫారాలతో పాటు గరుడ యాప్‌ను వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

## కొలువుదీరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ

- ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి

2 లో..



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శుక్రవారం కొలువుదీరింది. మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో నూతన పాలకవర్గాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెడ్డవేని మధు, వైస్ చైర్మన్‌గా ఉప్పు రాజశేఖర్‌తో పాటు 12 మంది డైరెక్టర్లుగా పబ్బాతి రంగారెడ్డి, గుంటి రాజమల్లు, సోమిరెడ్డి లక్ష్మారెడ్డి, కర్నాటి చల్మయ్య, గోలి మల్లయ్య, గంగాధర లస్మయ్య, గుండేటి అనిత, చంద్రపల్కల అంజయ్య, బోనాల జనార్ధన్, మహ్మద్ పాషా, ముందాడ విజయ్‌కుమార్, శివనాథుని వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

## వ్యాధులను దరిచేరనీయొద్దు

- అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



16వ పేజీలో...

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో శుక్రవారం పర్యటించారు.

# అక్వా హబ్ ఈ ప్రాంతానికే గొప్ప వరం

- మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు
- శంకుస్థానకు ఏర్పాటు చేయండి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** శ్రీరాజరాజేశ్వర జలాశయం కేంద్రంగా ఆక్వారంగంలో పేరున్న నాలుగు అతి పెద్ద కంపెనీలు 2వేల కోట్లకు పైగా పెట్టుబడులు సూమారు 500 ఎకరాలలో ఆక్వా హబ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.



2 లో..

# ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి



ఇప్పటి వరకు ఓటర్ల నమోదుకు జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకునే వారు ఆ తేదీ నాటికి వయస్సు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించేవారు. అయితే ఈ విధానానికి ఇప్పుడు స్వస్తి పలికారు. ఈ యేడాది జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ ఒకటో తేదీలను ఓటర్ల నమోదు వయస్సు నిర్ధారణకు ప్రామాణికంగా తీసుకోనున్నారు. ఓటర్ల జాబితాలో లాజికల్, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఆగస్టు 4 నుంచి అక్టోబర్ 24 వ తేదీ వరకు ప్రీ రివిజన్ ప్రక్రియ కొనసాగనుంది. అనంతరం నవంబర్ 9న ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు విడుదల చేయనున్నారు. ఈ జాబితాపై డిసెంబర్ 8వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరిస్తారు. వచ్చిన అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత 2023, జనవరి 5 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.

**ఏడాదిలో నాలుగుసార్లు...:** ఓటర్ల నమోదుకు ఏడాదిలో నాలుగు సార్లు అవకాశం ఇచ్చిన విషయమై ప్రజల్లో, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేలా నియోజకవర్గాల వారీగా స్వీప్( సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్నికల సంఘం సంబంధిత అధికారులకు సూచించింది. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు తదితర అవసరాలకు ఉపయోగించాల్సిన కొత్త నమూనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇది వరకు ఉన్న ఫారం 8ఏను రద్దు చేశారు. ఫారం 6 కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగించాల్సి ఉండగా , ఫారం 7 ద్వారా ఓటరు జాబితాలో మృతి చెందిన ఓటర్లను తొలగించడానికి, గ్రామాల్లో నివాసముండకుండా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని తొలగించేందుకు ఉపయోగించనున్నారు. అదే విధంగా తక్కువ వయస్సు ఉన్న ఓటర్లను కూడా ఇదే ఫారం ద్వారా తొలగించనున్నారు. ఇప్పటికే జాబితాలో ఓటర్లుగా నమోదైన వారిని వారి ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేసేందుకు కొత్తగా ఫారం 6 బి ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఫారం8 లో పేరు, ఇంటి చిరునామా, జెండర్, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ వంటి మార్పులు చేసుకునే అవకాశం కల్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన కొత్త ఫారాలు ప్రతి బూత్‌స్థాయి అధికారి వద్ద అందుబాటులో ఉండనున్నాయి.

**ఇంటింటి సర్వే..:** ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల నుంచి ఆధార్ వివరాలు సేకరించనున్నారు. ఆధార్ వివరాలు అందించడం తప్పనిసరి కాదని చెబుతున్నారు. ఈజీఎస్ జాబ్ కార్డు, బ్యాంకు పోస్టాఫీసు పాస్‌బుక్, హెల్త్ ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, పెన్షన్ డాక్యుమెంట్ (పిపివో), కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల గుర్తింపు కార్డులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధికారికంగా జారీ చేసిన కార్డులు, యూనిక్ ఐడీ రిజిస్ట్రేషన్ నంబర్లలో ఏదో ఒకటి తప్పనిసరిగా ఓటరు కార్డుకు జత చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు నమోదు చేయనున్నారు.

**ఓటరుగా నమోదు చేసుకోవాలి:** ఆర్‌వి కర్ణన్, జిల్లా కలెక్టర్, కరీంనగర్ అర్హులైన ప్రతి ఒక్కరూ, 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఎన్నికల సంఘం ఈసారి నాలుగు సార్లు అవకాశమిచ్చింది. ఆన్‌లైన్‌లో, బూత్‌లెవల్ అధికారి వద్ద ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి కాదు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆధార్ అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఓటరు నమోదు, తదితర నమూనా ఫారాలు బూత్ లెవల్ అధికారుల వద్ద, ఎన్నికల అధికారులు, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి.

# మహాశక్తి ఆలయంలో వరలక్ష్మి వ్రత వేడుకలు

మొదటి పేజీ తరువాయి

## ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురి కాలనీలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయ నిర్వాహకులు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కళాకారులచే ఆలయ ప్రాంగణాన్ని పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో ఆలయానికి ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ముఖ్యంగా మహిళలు వేలాది మంది అమ్మవార్ల దర్శనాన్ని చేసుకుని వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. వరలక్ష్మి వ్రత పర్వదినం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి ఆలయంలో దుర్గాదేవి, మహాలక్ష్మి, సరస్వతి దేవి అమ్మవార్లకు ఉదయం 5 గంటలకు, అభిషేక పూజలను అర్చకులు నిర్వహించగా భక్తులు అమ్మవార్లకు ఒడిబియ్యంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం దేవాలయంలో అశేష భక్తులు మహిళల మద్య అంగరంగ వైభవంగా వరలక్ష్మి వ్రతం, కుంకుమార్చన, తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. వరలక్ష్మి వ్రతం కోసం శ్రీ మహాలక్ష్మి ఆలయానికి తరలివచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న మహిళా భక్తులందరికీ అసౌకర్యం కలగకుండా




ఆలయన నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. సంగీత విద్వాంసులు కెబి శర్మ ఆద్వర్యంలోని కళాకారుల బృందంచే నిర్వహించిన సంగీత, భజన కార్యక్రమం భక్తజనులను అలరించింది.

# అక్వా హబ్ ఈ ప్రాంతానికే గొప్ప వరం

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో ఆక్వా హబ్ శంకుస్థాపన ఏర్పాట్లుపై అమెరికన్ సంస్థ పిష్ ఇన్ ,దేశియ సంస్థలు ప్రెష్‌టు హోం అనందా గ్రూప్,సిపి ఆక్వా కల్చర్ గ్రూప్ ప్రతినిదులు మత్స్య,పరిశ్రమల అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమావేశం అన్నారు. రాష్ట్రనికి పెట్టుబడులు తీసురావడం,యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి కెటిఆర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ఆక్వా హబ్ చేపడుతున్నదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.ఆక్వాహబ్ ఈ ప్రాంతానికి గొప్పవరం లాంటిదని అన్నారు. దిన్ని ఏర్పాటుతో సుమారు ప్రత్యక్షంగా పరోక్షంగా 10వేల మందికి ఉపాధి లభించనుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్ రావు,అనంద్ గ్రూప్ ప్రతినిధి విశ్వనాథ అల్తాన్‌ఖాన్, మత్స్యశాఖ అధికారి శివప్రసాద్,ఇరిగేషన్ అధికారి అమరేందర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమ కేంద్రం మేనేజర్ ఉపెందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ

## ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శుక్రవారం కొలువుదీరింది. మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో నూతన పాలకవర్గాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ ఆద్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెడ్డవేని మధు, వైస్ చైర్మన్‌గా ఉప్పు రాజశేఖర్‌తో పాటు 12 మంది డైరెక్టర్లుగా పబ్బాతి రంగారెడ్డి, గుంటి రాజమల్లు , సోమిరెడ్డి లక్ష్మారెడ్డి, కర్నాటి చల్మయ్య, గోలి మల్లయ్య, గంగాధర లస్మయ్య, గుండేటి అనిత, చంద్రపల్కల అంజయ్య, బోనాల జనార్దన్, మహ్మద్ పాషా, ముందాడ విజయ్‌కుమార్, శివనాథుని వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంధర్బంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం పండించిన వరిధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లపై మరోసారి కేంద్ర ప్రభుత్వంపై రైతుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే మంత్రినయ్యానని, ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వెనుకబడిన కులాలకు చెందిన ఇద్దరికి మంత్రిగా అవకాశం ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చారని, కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి సిఎం కెసిఆర్ నిధులు విడుదల చేస్తున్నారన్నారు. తెలంగాణ రైతాంగం ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణలో 60 శాతం మంది ప్రజలు కెసిఆర్ ప్రభుత్వ పాలన కోరుకుంటున్నారన్నారు. తెలంగాణపై కాంగ్రెస్, బిజెపిలు విషం చిమ్ముతున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని తెలిపారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలబడాలని ఈ సంధర్బంగా మంత్రి ఆకాంక్షించారు. నగర మేయర్ వై.సునీల్‌రావు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

**జనగామ, ఆగస్టు5, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలంయలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు తెలియచేసేందుకు పదిస్టాల్స్ ఏర్పాటుచేయాలని, రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ స్టాల్స్‌లో సంక్షేమ పథకాలపై జిల్లా ప్రగతిని వివరించేందుకు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక శాఖ ఏర్పాట్లను విద్యాశాఖ చేపట్టాలని ప్రశంసా పత్రాలను పంపిణీ చేసేందుకు శాఖల వారీగా ఉద్యోగులను ఎంపిక చేస్తూ పేర్లను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాప్రగతిని వివరించే సందేశంను రూపొందించేందుకు అవి చర్యలు తీసుకోవాలని సీపీఓ డీపీఆర్వోలను ఆదేశించారు. పోలీస్‌శాఖ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందని తెలియచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో పీడీ రాంరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి

**- జిల్లా ప్రత్యేకాధికారి ఎన్. లక్ష్మీనర్సింహ స్వామి**

**మరిపెడ, ఆగస్టు 05, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులకు వార్డెన్‌లు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ప్రత్యేకాధికారి ఎన్. లక్ష్మీనర్సింహ స్వామి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలలోని కరగాయలు, బియ్యం నాణ్యతా ప్రమాణాలను, అట్లే వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వీడి విద్యార్థులకు అందుబాటులో ఉండి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు అర్జున్, ఈశ్వరమ్మ, నాయకులు పెద్దబోయిన వీరబాబు, శ్రీనివాస్, సాధిక్ పాల్గొన్నారు.

# 12వ రోజుకు చేరుకున్న విఆర్ఏల సమ్మె

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రభుత్వం విఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర విఆర్ఏ ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టుతున్న నిరాహారదీక్ష శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. స్థానిక రెవెన్యూడివిజన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో వారు రిలే నిరాహారదీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నను పట్టించుకోవటం లేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం విఆర్ఏలకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని వారు కోరుతున్నారు. ఈ దీక్ష శిబిరంలో నాయకులు శ్రావణ్, వేలు ్ల లక్ష్మణ్, పి.శ్రీనివాస్, గువ్వల తిరుపతి,బొడ్డెళ్ల మల్లేశ్, ఇల్లుటం రంజిత్, రేగళ్ల రజిత, మంగ, తొకల స ్వరూపతో పాటు విఆర్ఏలు పాల్గొన్నారు.



విఆర్ఏల పట్ల చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం: జిల్లా కోకన్వీనర్ గువ్వల తిరుపతి రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏల పట్ల పూర్తిగా చిన్నచూపు చూస్తుందని విఆర్ఏలకు ముఖ్యమంత్రి గతంలో ఇచి ్చన హామిని వెంటనే నిలబెట్టు కోవాలని విఆర్ఏల సంఘం జిల్లా కోకన్వీనర్ గువ్వల తిరుపతి అన్నారు. అన్ని రకాల రెవెన్యూ పనులు చేస్తున్న విఆర్ఏల పట్ల ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవ హరించటం అమాను షమన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు విఆర్ఏలకు పూర్తిగా ఉద్యోగ భద్రతలో పటు అన్ని విధాలుగా ప్రభుత్వ ఉద్యోగులతో సమా నంగా హక్కులు ఉండేవిధంగా చూడా లన్నారు. శాంతియుతంగా చేస్తున్న నిరసన దీక్షలతో ప్రభుత్వం స్పందించి విఆర్ఏలకు తగిన విధంగా న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధు చెక్కు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన లాబ్దిదారుకు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం పంపిణీ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన బొంతల సాయి అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు గతంలో చేయించుకున్నారు. ఈ క్రమంలో అయన ఆర్థిక సహాయంను కోరుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ధరఖాస్తు చేసుకోగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి రెఫర్ చేయ్యగా ఆయనకు రూ.20500 వేల విలువ గల చెక్కు మంజూరైందని, ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో లాబ్దిదారుకు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు అందివ్వడం జరిగిందని సమాచారం.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా ధర్నా

కోరుట్ల, ప్రభాతవార్త



అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న ధరలకు నిరసనగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద టీపీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ధర్నాలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నరి ్సంగరావు ఆదేశాల మేరకు శుక్రవారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విధించిన జీఎస్టీ మూలంగా నెలకు సుమారు రెండు లక్షల కోట్లు దేఖ ఖజానాకు అదనంగా వచ్చి చేరినప్పటికీ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఈ ప్రభుత్వాలు చేతులెత్తేశాయన్నారు. రక్షణ రంగంలో ఉద్యోగాలు ఇవ్వాలంటే అన్నివీరుల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. కాగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న క్రమంలో నాయకులు జువ్వాడి కృష్ణారావును పోలీసులు అత్యుత్సా హం ప్రదర్శించి లాక్కెళ్లడంతో సొమ్మసిల్లి పడిపోగా, కాంగ్రెస్ శ్రేణులు ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు నయీం, సత్యనారాయణ, ఏలేటి మహిపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, అమరేందర్, భాజన్న, శసిందర్, నాగార్జునరెడ్డి, లక్ష్మణ్, మారుతి, గంగాధర్, నబీ, రిజ్వాన్, నర్స య్య, వెంకటేష్, కృష్ణప్రసాద్, నాగరాజు, గంగాధర్, అంజిరెడ్డి, భూమయ్య, విజయ్, నజ్జు, షకీల్, ముజిబిత్, అతిక్, అమాన్, మణికంఠ, జమీల్, నవీన్, అనీల్, శ్రీకాంత్, అజిత్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపైన అసభ్యపోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి

### - ఏసిపికి కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

మంథని రూరల్ - ప్రభాతవార్త



తమ నాయకుడు ఎమ్మెలే ్య శ్రీదర్‌బాబుపైన వ్యక్తిగత కుటుంబ సభ్యులపైన సోషల్‌మీడియాలో టిఆర్ఎస్ నాయకులు అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపైన చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. టిఆర్ఎస్ నాయకుల పేరుతో ఉన్న గ్రూపుల్లో ఇలాంటి పోస్టులు పెడుతున్నారని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపైన కాంగ్రెస్ కార్యకర్తలపైన అసభ్యపోస్టులు పెట్టి వారి మనోభావాలను దెబ్బతినేలా చేస్తున్నారని దీనికి బాధ్యులైన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, అయేషా ఫాతిమా, మార్కాక నిహారిక, పేరవేన లింగయ ్యయాదవ్, ఆరిఫ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఎరుకల ప్రవీణ్,గోటికార్ కిషన్, బండారి ప్రసాద్, గాజుల నిఖిల్,పెరుగు సతీష్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నీచ రాజకీయాలు మానుకోవాలి:పూదరి

రామగిరి-ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నీచ రాజకీయాలు మానుకోవాలని మాజీ మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, కుమార్ యాదవ్‌లు శుక్రవారం హెచ్చారించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రిగా వ్యవహరించిన ఆయన ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతూ తన అనుచరులతో తమ ప్రత్యర్థిపై తదితర పేర్లతో సోషల్ మీడియాలో గ్రూపులను ఏర్పాటు చేసి అసభ్యకరమైన పోస్టులు పెట్టిన మత,రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా దిగజారే విధంగా రాజకీయాలను చేస్తున్నారని విమర్శించారు. వేంటనే ఈ నీచ రాజకీయాలు మానుకోవాలి వారు హితుపలికారు. అదే విధంగా తనకు సంబంధించిన గ్రూపుల్లో తమ ప్రత్యర్థిపై అసభ్యకరమైన పోస్టులు వచ్చిన క్రమంలో ఆయన పోలీసులకు ఎందుకు ఫీర్యాధు చేయ్యలేదని, అదే విధంగా పోలీసులు కూడా ఎలా తమ ప్రత్యర్థిపై అసభ్యకరమైన పోస్టులు వచ్చిన ఎందుకు చర్యలు తీసుకువడం లేదని పోలీసులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, సంపత్, భాస్కర్, తదితరులున్నారు.

## మంథని మహాలక్ష్మి దేవాలయంలో భక్తుల సందడి

### - సామూహిక కుంకుమార్చనలతో మహిళల పూజలు

మంథని - ప్రభాతవార్త



శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి శుక్రవారంగా భావిస్తూ మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మహిళా భక్తుల సందడి కనిపించింది. తెల్లవారుజామునుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తీసుకవచ్చిన పూలతో గర్భగుడిలోని అమ్మవారి మూల విరాట్లును అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా అర్చనలు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయం ముందు ఉన్న పోచక్క తల్లికి భక్తులు పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి దేవాలయాన్ని అందంగా అలంకరించారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన తాహాసీల్దార్**

వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకుని మంథని తాహాసీల్దార్ బండి ప్రకాశ్ అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయానికి వచ్చిన తాహాసీల్దార్ బండి ప్రకాశ్‌ను దేవాలయం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా వేదపండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు.

## టిఆర్ఎస్ యువజన విభాగం ఇంఛార్జీగా భూపెల్లి రాజు

మంథని - ప్రభాతవార్త



టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మంథని నియోజకవర్గం ఇంఛార్జీగా భూపెల్లి రాజు నియమించారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గం ముఖ్యకార్యకర్తల సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆయనకు నియామాక పత్రాన్ని అందించారు. కాగా తనను నియోజకవర్గం యువజన విభాగం ఇంఛార్జీగా నియమించిన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మదుకు తన నియామాకానికి సహాకరించిన భూపాలపల్లి జడ్పీచైర్మన్ జక్కు శ్రీహార్షిణిరాకేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

### -సీఐ ఇంద్రాసేనారెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకుని వాహనాన్ని నడపాలని సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. హెల్మెట్ పై ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ ప్రారంభించి జెండా ఊపి ర్యాలీని సీఐ ప్రారంభించారు. రహదారిలోని పురవీధులగుండా, రాజీవ్ రహదారిపై హెల్మెట్లు పెట్టుకొని వాహనాలు నడుపుతూ పెద్దపల్లికి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకుంటే ప్రమాదం జరిగినప్పుడు మనల్ని మనం కాపాడుకోవచ్చని, ప్రమాదాలు జరుగుతున్నప్పుడు ఎక్కువగా తలకు గాయాలై ఎంతోమంది మృతి చెందిన సంఘటలనలు అనేకంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన ఇన్సూ రెన్సు, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, ఆర్‌సీ తదితర పత్రాలను ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్‌రావు, అశోక్‌రెడ్డి, వినీతలు ఉన్నారు.

## చిన్నకాల్వలలో హెల్త్ క్యాంప్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నకల్వల గ్రామ పంచాయితీ కార్యాలయంలో వి హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించగా గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నకల్వల గ్రామసర్పంచ్ ఎరుకొండ రమేష్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్నబొంకూర్ గ్రామ సర్పంచ్ అర్నకొండ రాజు, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు బోలవేని మనోజ్, పంచాయితీ కార్యదర్శి, హాస్పిటల్ డాక్టర్, సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పలు దేవాలయాలతో పాటూ మహిళలు తమ ఇండ్లలో



వరలక్ష్మీ   మ్ర వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవీ కన్యక పరమేశ్వరి ఆలయంలో అమ మ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, పంచామృభిషేకాలు చేపట్టారు. ఆలయ ఆధ్వర్యంలో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించగా, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అలాగే పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో వరలక్ష్మీ నిర్వహించారు. 60మంది మాతృమూర్తులందరు కలిసి సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల పిలుపు మేరకు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో అర్చకులు పాలెపు రాముశర్మ, వనపర్తి చం ద్రమోహన్, కొత్త సుధీర్, నీలి శ్రీనివాస్, సందీప్, సాయిదివ్య, నితిన్‌కుమార్, చిద్రాల నాగభూషణం, మేడి కిషన్, పొద్దుటూరి జలేందర్, అల్లాడి మహేష్,. కోటగిరి రాజశేఖర్, మోటూరి ప్రవీణ్, కోటేష్, మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్‌ఏల ధర్నా

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల డివిజన్ పరిధిలోని కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాలకు చెందిన వీఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు స్థానిక ఆర్డీఓ కారా ్యలయం ఎదుట తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న నిరవధిక సమె ్మ 12వ రోజుకు చేరుకుంది. వీఆర్‌ఏలు చేపడుతున్న సమ్మెకు పీఆర్టీయూ కోరుట్ల మండల నాయకులు ఎండి. అబ్దుల్ వాజిద్, ప్రవీణ్‌కుమార్, సుధీర్, శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భూమేశ్వర్, ఏఐ కెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి భీమయ్య, బీడీ యూనియన్ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు గంగాధర్, ప్రకాశ్, కేశవులు మద్దతు తెలిపారు. ఈ కార్య్కరమంలో వీఆర్‌ఏ జేఏసీ, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబనికి ఆర్ధికసహాయం అందించిన బెంద్రం తిరుపతి

ప్రభాత వార్త ఇల్లంతకుంట



మండలం లోని రేపాక గ్రామంలో నిరుపేద కుటుంబం పేద్ద ఫాతీమా బేగం అకస్మీకంగా గుండెనోపితో మరణీంచ్చింది వరి కుటుంబానికీ బీటిర్ ఫౌండెషన్ ద్వార మహమ్మద్ హుస్సేన్ కు 50కిలోల బీయ్యం అందించిన బెంద్రం తిరుపతి రేడ్డి. ఇల్లంతకుంట మండలంలోని ఏ ఆపదోచ్చిన బిజెపి నాయకులకు సమాచరం అందిచాలి ఆన్నారు. ఈ కార్యక్రమంలో అంతగిరి అనిల్ రాంసాగర్ సతిష్ వెంకటేష్ మొండయ్య మధు శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు

# ప్రతి కార్మికుడు విధులకు హాజరు కావాలి : ఏపిఎ జీయం

రామగిరి-ప్రభాతవార్త

అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు, జిడికె10 గనుల్లోని ప్రతి కార్మికుడు నిత్యం విధులకు హాజరై, క్రమశిక్షణతో విధులను నిర్వహిస్తూ తమ కుటుంబాలను కాపాడుకోవాలని జీయం ఎన్‌వికె శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం పరిధిలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టు, జిడికె10 గనుల్లోని పలువురు కార్మికులు విధులు నిర్వహిచకుండా గైర్హాజరైతున్నా క్రమంలో వారికి ఆర్జీ3, ఏపిఎ జీయం ఎన్‌వికె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ సిఎన్‌సిఎ క్లబ్‌లో నిర్వహిచారు. ఈ సంధర్భాంగా గైర్హాజరైతున్నా 106 మంది కార్మికుల్లో 52 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులతో కౌన్సిలింగ్ హాజరు కాగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన ఉద్యోగం ఒక వరం లాంటిదని దానిని సక్రమంగా నిర్వహించ





కుండా విధులకు గైర్హాజరై ఉద్యోగంను కొల్పోవద్దని సూచించారు. అదే విధంగా తమకు విధుల నిర్వహణ క్రమంలో ఏదైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకచ్చి విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఉపాక్షులు గౌతం శంకరయ్య, ఎస్‌ఓటూ జీయం బైద్య, డివై సీఎంఒ విశ్వ మేది, మారుతి, నాగేశ్వర్ రావు, అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే ఆర్జీ3,ఏపిఎల్లో విధులు నిర్వహిస్తూ ఇటీవలె మెడికల్ అన్‌ఫిట్ అయ్యిన 16 మంది కార్మికుల కుటుంబాల వార సులకు కారుణ్య నియామకాల పత్రాలను జీయం ఎన్‌వికె శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఉప్యాక్షులు గౌతం శంకరయ్యతో కలిసి అందించారు. ఈ అవగహణ లొపం ఉంటే తమ సీనియర్ కార్మి కులను కానీ తమకు విధులు కేటాయించిన అది .కారులను కానీ అడిగి పూర్తి వివరాలు తెలుసుకొని రక్షణతో గడ్డిపొంతా గాయం కాకుండా విధులను నిర్వహింస్తూ సంస్థ అభివృద్ధికి, అలాగే తమ కుటుంబాల పురోగతికి దోహ దపడేలా బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఉప్యాక్షులు గౌతం శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్, ఎస్‌ఓటూ జీయం బైద్య, డివైపిఎం రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రావు తదిరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రాయికల్, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాల్లోనే ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎద్దండి దివాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ ంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చవిది పదవ తరగతి ఫలితాల్లో 10/10సాధించిన విద్యార్థినీ మండలోజి విధితను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం, మెమోంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్స హించేందుకు ప్రతి విద్యా సంవత్స రంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడంతో పాటూ విద్యకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రంజిత్, మచ్చ శేఖర్, గంప ఆనందం, లక్ష్మీనారాయణ, జగదీశ్వర్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, మురళీగౌడ్, గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట పాటలతో వీఆర్‌ఏల నిరసన

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



రాష్ట్ర వీఆర్‌ఏ జేఏసి పిలుపు మేరకు ఇల్లందకుంట మండల వీఆర్‌ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో చేస్తున్న 12వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వీఆర్‌ఏలు బతుకమ్మ పేర్చి ముఖ్యమంత్రి కేసిఆర్ మనసు కరిగి త్వరలో పేస్కేల్ జీవో ఉత్తర్వులు జారీ చేయాలని బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల బాధలను బతుకమ్మ పాటల రూపంలో పాడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల వీఆర్‌ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ మాట్లాడుతూ 12 రోజులుగా వీఆర్‌ఏలు రోడ్డు మీదకు వచ్చి కుటుంబాలను వదిలి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం, కనీసం పరిష్కార దిశగా ఆలోచన చేయక పోవడం చాలా బాధాకరమని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన హామీల అమలులో జాప్యం కారణంగా గౌరవ వేతనం సరిపోక కుటుంబాలను పోషించుకోపోలేక ఆర్థిక భారంతో సతమతమౌతున్నా వీఆర్‌ఏలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల విచారణను వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వీఆర్‌ఏల హామీల అమలుకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల ప్రధాన కార్యదర్శి బైరుమల్ల సంపత్, కోశాధికారి దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, ఇతర వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## భూపతిపూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని భూపతిపూర్ గ్రామంలోనే కార్యాలయాలు ఏర్పాటు చేసి భూపతిపూర్ పేరు మీదనే మండల కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాలలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో ఎమె ్మల్యే సంజయ్ కుమార్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమీకరణాల దృష్ా ్య భూపతిపూర్ మండల కేంద్రానికి వీలు కాకపోతే పాత రాయికల్ మండలంలోనే కొనసాగుతామన్నారు. గ్రామంలోని సర్వే నెంబర్ 58లో గల ప్రభుత్వ భూమికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించగా ఎమె ్మల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జకు ్కల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అన్నవేని వేణు, సింగిల్‌విండో చైర్మెన్ ఏనుగు ముత్యంరెడ్డి, తెరాసా గ్రామ శాఖ అధ్యక్షుడు దేవేంధర్‌రెడ్డి, వార్డు సభ్యులు రమేష్, అశోక్, శేఖర్, మహేందర్‌గౌడ్, రాజారెడ్డి, రంజిత్, భూపతి, దిలీప్, చిన్నయ్య, శ్రీనివాస్, గంగారెడ్డి, రాజేంద్రప్రసాద , శ్రీనివాస్, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బోయవాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ వినతి

### బోయ వాల్మీకి బంధును వెంటనే ప్రకటించాలని డిమండు

చిగురుమామిడి, ప్రభాతవార్త



బోయ వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ తెలంగాణ రాష్ట్ర బోయ వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు గురువారం రోజున చిగురుమామిడి మండల తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్‌కు వాల్మీకి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడి స్వరాష్ట్రం సిద్ధించిన వెంటనే నాటి ఉధ్యమ రథసారధి, నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిపెస్టోలో చెప్పిన విధంగా వాల్మీకి బోయలను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చుట అమలు చేయాలని బోయ వాల్మీకులు డిమాండు చేశారు. ఇండ్లు లేని బోయ నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని, ఉపాధి రుణాలు కల్పించాలని, బోయ వాల్మీకి బంధును ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బోయవాల్మీకి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మండల నాయకులు తిరుపతి, సదానందం, శ్రీధర్, శ్రీనివాస్, సదానందం, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గుండెలో భారతీయత నిండేలా స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం

### - తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ప్రతి గుండెలో భారతీయత నిండేలా స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంను సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఘనంగా చేపట్టడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఎ మె ్మల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది త్యాగధనుల ఫలితంగా దేశానికి స్వాతంత్ర సిద్ధించిందని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 8



నుంచి స్వాతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని, ఈ నెల 22న ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. వేడుకల నిర్వహణ కోసం 32 మందితో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వ్యవహరించనుండగా, వైస్ చైర్మన్‌గా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కన్వీనర్‌గా డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కో కన్వీనర్‌గా పిటి స్వామితో పాటు పలువురు సభ్యులు వ్యవ హరిస్తారని తెలిపారు. సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణ వేణి భూమయ్య, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్, నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, నీల గణేష్, పొన్నం లక్ష్మణ్, తానిపర్తి గోపాల్ రావు, నారాయణ దాసు మారుతి తదితరులున్నారు.

## సంజీవయ్యనగర్‌లో తల్లిపాల వారోత్సవాలు

### - న్యూట్రిషన్ కిట్‌లను అందజేసిన కౌన్సిలర్లు

*సిరిసిల్ల టౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త :*




సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌లో తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వ హించారు. శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు కను కమ్మ, సుస్మితల ఆధ్వ ర్యంలో తల్లిపాల వారో త్స వాలను జరిపారు. అంబేద్కర్‌నగర్ సెక్టార్ పరిధిలోని సంజీవయ్యనగర్ అంగన్‌వాడి కేంద్రంలో న్యూట్రిషన్ కిట్‌లను మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల చిన్నా, అన్నారపు శ్రీనివాస్‌లు అందజేశారు. అనంతరం సూపర్‌వైజర్‌లు కనుకమ్మ, సుస్మితలు మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఈ శోభరాణి, పి మాలతి, ఎం నీరజ తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## జువ్వాడి కృష్ణారావుపై పోలీసుల జులుం అప్రజాస్వామికం

### -కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రంలో పెంచిన ధరలు వాటి వల్ల సామాన్య ప్రజలు, మధ్య తరగతి ప్రజలు పడుతున్న బాధలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళె కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలో శాంతియుతంగా గాంధేయ మార్గంలో ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుపై పోలీసులు జులుం ప్రదర్శించడం అప్రజాస్వామికమని ఇట్టి జులుంను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావుపై అమానుషంగా ప్రవర్తించిన పోలీస్ ఆధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భాస్వరాన్ని కల్గించే బాక్టీరియా వాడకంపై అవగాహన

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి భూమేశ్వర్ శుక్రవారం పర్యటించి భాస్వరంను కరిగించి మొక్కలకు అందజేసే బ్యాక్టీరియాపై రైతులకు అవగాహన కల్పించారు. దీనిని పిఎస్‌బి ఎకరానికి ఆర లీటర్ మందును 25కెజిల మాగిన పేడ గాని, వర్మికం పోస్ట్‌లో గాని ఇందులో ఏదో ఒక దానిలో కలుపుకుని వారం రోజులునీడలో గోనె సంచి కప్పి ఉంచినట్లయితే బాక్టీరియా అభివృద్ధి చెందుతుందని ఈ ఎరువును, భాస్వరం ఎరువులైన డిఎపి, 20:20:0:13కు బదులుగా వాడినట్లయితే భూమిలో ఉన్న భాస్వరం ఎరువును కరిగించి మొక్కలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజగంగు, ఉపసర్పంచ్ రాజేశ్వర్, గ్రామ రైతుబంధు కమిటి కో ఆర్డినేటర్ బద్దం రాజరెడ్డి, రైతులు ఆకుల శ్రీనివాస్, గడ్డం రాజరెడ్డి, బద్దం రత్నాకర్, రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :*




ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం గొల్లపల్లిలోని ఇందిరమ్మ కాలనీలోని నిరుపేదలకు మరియు బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వంగల రవీందర్, జోన్ చైర్మన్ నంది కిషన్, ట్రెజరరీ నాయిని భాస్కర్‌రెడ్డి, డ్రిస్టిక్ట క్యాబినేట్ మెంబర్ ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ బాధ్యులు మరియు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు లయన్ చిదుగు గోవర్ధన్‌గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లయన్ కొండాపురం బాల్‌రెడ్డి, వనం ఎల్లయ్య, మాద లక్ష్మీనారాయణ, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, పెంజర్ల రవి, పాటి దేవయ్య, రాజం రాజేష్, పెంజర్ల శ్రీనివాస్, బొబ్బిలి సంఘం రెడ్డి, పాలోజీ శ్రీనివాస్, ఉచ్చెడి కిషన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బొమ్మన వేణి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇట్టి శిబిరాన్ని సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. కరీంనగర్ రేకుర్తి వైద్యులు ప్రభాకర్, స్వామిలు సుమారు 316 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 90మందికి ఆపరేషన్ అవసరం కాగా 40 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. మిగతా వారిని మంగళవారం రోజు ఆపరేషన్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు అలిశెట్టి మోహన్, ముత్యంరెడ్డి, తిమ్మని రాములు, శాంతి భూషణ్, జింక శ్రీణివాస్, నాంపల్లి రమేష్, జెడి సుమాన్, నేమూరి సత్యనారాయణ, బొమ్మెన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి పార్టీకి దినేష్‌కి ఎటువంటి సంబంధం లేదు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని ప్రకటించిన జంగం దినేష్‌కి పార్టీతో ఎటువంటి సంబంధం లేదని బిఎస్పి మండలాధ్యక్షుడు బోడ ప్రశాంత్, మండల ఇంచార్జి మోతె రమేష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ బిఎస్పిలో చేరిన తర్వాత నూతన కమిటి నిర్మాణంలో భాగంగా మల్లాపూర్ మండలంలో 2021 సెప్టెంబర్‌లో నూతన కమిటి ఎన్నుకోగా గత 8నెలల నుండి జంగం దినేష్ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. కాగా మండల ఉపాధ్యక్షుడిగా వ్యవహరించిన దినేష్‌తనకు తానుగా వ్యక్తిగత నిర్ణయాన్ని గౌరవిస్తాం కాని ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌పై విష ప్రచారం చేస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు తప్పవని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడి బాధ్యతలు మచ్చ శైలేష్‌కి అప్పజెప్పామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు వస్తున్న మద్దతు చూసి చాలా చోట్ల ఇటువంటి విషప్రచారాలు జరుగుతున్నాయి కాబట్టి ఇకనైనా ఎవరూ విషప్రచారాలు జరిపినా తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

## 2.5కిలోల కణతిని తొలగించిన వైద్యులు

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



పట్టణానికి చెందిన ఎంవిఆర్ హాస్పిటల్‌లో ఓ మహిళ గర్భసంచి నుండి శస్త్ర చికిత్స చేసి 2.5కిలోల కణతిని విజయవంతంగా తొల గించారు. వివరాళ్లోకి వెళితే..నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన జమ్మున అనే మహిళ తీవ్రకడుపు నొప్పితో హస్పిటల్‌లో ఆడ్మిట్ కాగా పరీక్షల అనంతరం గర్భసంచిలో 2.5కిలోల కణతిని గుర్తించి డా.వెంకట్‌రెడ్డి, డా.జయశ్రీలు ఆపరేషన్ చేసి గర్భసంచి నుండి ఇట్టి కణతిని బయటకు తీసివేశారు. కాగా పెషెంట్ జమున ఆరోగ్యంగా ఉంది. ఇట్టి ఆపరేషన్‌లో డా.జ్యోష్న, సిబ్బంది మంగ, సంత్, సాయి, మధు, ప్రియాంకలు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



మాదిగల 12శాతం రిజర్వేషన్ బిల్లును జరుగబోయే పార్లమెంట్ సమావేశంలో ప్రవేశ పెట్టి, బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు ఈ నెల 8, 9 రెండు రోజుల్లో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి ఈ ప్రాంత మాదిగలంతా ఏకతాటిపై నిలబడ వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మాదగిర రాజకీయ పోరాట సమితి అధ్యక్షుడు కన్నూరి ధర్మేందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖనిలో శుక్రవారం ఛలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సలిగంటి రమేష్, మేడి ప్రవీణ్, మేడి దుర్గయ్య, చల్లూరి రఘు, మేడి మహేష్, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షులు గద్దల పద్మ, అరికల శేఖర్, చిలుముల సంతోష్ కుమార్, ఉపేందర్ తదితరులున్నారు.

## త్రిశక్తి దుర్గామాత ఆలయంలో వైభవంగా కుంకుమ పూజ

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



పట్టణంలోని త్రిశక్తి దుర్గా మాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళ భక్తులు కుంకుమ పూజ ఆలయ ఆర్చకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పురోహితుడు విధిమౌళి శర్మ వేదమంత్రాలతో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కుంకుమపూజ చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ద్యావనపల్లి రాజారాం, బేతు భాస్కర్, ఉడుత శ్రీనివాస్, గుజ్జెటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవం

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మండలంలోని ముత్యంపేట గ్రామ పంచాయితీ ఆవరణలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారో త్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లం కృష్ణవేణి తల్లి పాల గురించి, వాటి ఆవశ్యకత గురించి వివరించారు. బిడ్డకు తల్లిపాలు టీకా లాంటిదని పిల్లలకు బాల్యదశలో తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి గౌరు నాగేష్, ఉపసర్పంచ్ అల్లూరి మహేష్‌రెడ్డి, కార్యదర్శి ముబిన్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి జీవితాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కన్న తల్లిలాంటి పార్టీని మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు తరిమి కొడతారాని కాంగ్రెస్ పార్టీలో చిన్నస్థాయి నుండి నేడు ఎమ్మెల్యేగా గుర్తింపుతో జీవితాన్ని కొనసాగించినా రాజగోపాల్‌రెడ్డికి మునుగోడు ప్రజలు ఛీకొట్టే రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బతుకుదెరువు లేని రాజగోపాల్ కాంగ్రెస్ బి ఉండవలసిన సమయంలో పార్టీకి వెన్నుపోటు పొడిచి ప్రధాని మోడీ ఎంగిలి మెతుకులకు ఆశపడి పార్టీ మారాడాని తీవ్రంగా వ్యతిరేకించారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి పలు వ్యాపారులతో పాటు అధిక సంపదలను కూడబెట్టుకుని తన సంస్థలను కాపాడుకోవడానికి అలాగే మోడి ఇచ్చే కాంట్రాక్ట్‌లకు ఆశపడి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి మోసం చేసి తన కొడుకుకు వ్యాపారం కట్టబెట్టడాని, రాజగోపాల్‌రెడ్డిన తన కొడుకును కాంగ్రెస్ పార్టీ డబ్బులతో చదివించిన విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాల్వలో పడి యువకుడి మృతి

రామడుగు, ప్రభాతవార్త:



ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చొప్పదండి విష్ణు 19 గ్రామంలోని టెంట్‌హౌజ్‌లో పని చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. శుక్రవారం విష్ణు తన స్నేహితుడైన లక్ష్మీపూర్‌కు చెందిన జవ్వాజి పవన్‌కుమార్ పాలమాకుల రమేశ్‌తో కలిసి గాయత్రి పంప్‌హౌజ్ వద్దకు సరదాగా కాసేపు ఈత కొడదామని కాలువలోకి దిగారు. చొప్పదండి విష్ణుకు ఈత రాకపోవడంతో అందులోనే మునిగి మృత్యువాతపడ్డాడని జాలర్ల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీసి పంచనామా అనంతరం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజయ్య పేర్కొన్నారు.

## కౌశిక్‌రెడ్డి చర్చల పేరుతో నాటకాలడకు

### తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చర్చల పేరుతో హుజురాబాద్‌లో విద్వేశాలు రెచ్చగొడుతూ నాటకాలు ఆడుతున్నాడని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. హుజురాబాద్ లో ఎవరు అభివృద్ధి చేశారన్న విషయంపై చర్చకు రావాలని కౌశిక్‌రెడ్డి బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పిలుపునివ్వగా స్పందించిన హుజురాబాద్ బీజేపీశాఖకు మద్దతుగా వెళ్తున్న తిమ్మాపూర్ భీజేపీ కార్యకర్తలను బుధవారం తెల్లవారుజామున ఎల్ఎండీ ఎస్సై ప్రమోద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్సై వెంకటేశ్వర్లు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మదగర్వంతో చర్చలకు పిలుపునిచ్చిన కౌశిక్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్యకర్తలను అరెస్టు చేయించడం పిరికిపంద చర్యని ఆరోపించారు. కౌశిక్‌రెడికి ఈటలతో పోటీపడే స్థాయే ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజుగౌడ్, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఐల రాజశేఖర్, పాశం నిరంజన్‌రెడ్డి, బండి స్వామి, దుర్శెట్టి అజయ్ తదితరులు ముందస్తు అరెస్టు కాబడ్డారు.

## సమస్యలు పరిష్కారించాలని కోరుతూ టిటియు జిల్లా అధ్యక్షుడికి విఆర్‌ఎల వినతి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్‌ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్



మండలంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్‌ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 12రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు.. కాగా శుక్రవారం విఆర్‌ఎలు టిటియు జిల్లా అధ్యక్షుడికి విఆర్‌ఎలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్‌ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఎసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పుర్రె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల విఆర్‌ఎలు పాల్గొన్నారు.

**విఆర్‌ఎల సమ్మెకు మద్దతు తెలిపిన టిటియు జిల్లా అధ్యక్షుడు...**

గ్రామ రెవెన్యూ సహకులు న్యాయపరమైన డిమాండ్‌ను పరిష్కారించాలని విఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేయాలని, అర్హత కల్గిన విఆర్‌ఎలకు పదోన్నతులు ఇవ్వాలని, 55సం.లు నిండిన వారి వారసులకు వారి స్థానంలో ఉద్యోగాలు కల్పించాలనిటిటియు జిల్లా అధ్యక్షుడు రాజు తెలంగాణ ముఖ్యమంత్రికి శుక్రవారం విన్నవించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గోరుమంతుల సుధాకర్, మల్లాపూర్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు బొర్గం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో పశు గేదె మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో హైనా కృరమృగాల దాడి ఎక్కువైంది. ఫలితంగా లేగ దూడలను శిశు పాడిగేదెలను హైనా చంపి వాటి శరీరంలోని కొన్ని భాగాల్ని మాత్రమే తిని మిగిలిన భాగాలను వదిలి వెళ్తుంది. అనంతరం ఆ పశువు మరణిస్తుంది. ఇలాంటి సంఘటనే సుందరగిరి గ్రామంలో గురువారం రోజున రాత్రి సమయంలో రైతు బొల్లి మల్లేశం వ్యవసాయ పొలం వద్ద హైనా దాడిలో తాను పెంచుకుంటున్న రెండు సంవత్సరాల వయస్సు గల పశు గేదె మరణించినట్లు రైతు తెలిపాడు. హైనా దాడుల నుండి తమ పెంపక పశువులను రక్షించాలని జిల్లా అటవీశాఖ సెక్షన్ అధికారి టి శేఖర్‌ను రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు దిలీప్, గ్రామస్థులు గందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చకు బయపడి అక్రమ అరెస్టులు చేయించిన కౌశిక్ రెడ్డి

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపణ

జమ్మికుంట, ప్రభాత వార్త:



బహిరంగ చర్చకు భయపడి బిజెపి నాయకులను కౌశిక్ రెడ్డి అరెస్టు అక్రమంగా చేయించారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ నుండి విడుదల అయిన అనంతరం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి గత వారం రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ అభివృద్ధి చేయలేదని, దీని పైన 5.08.2022 రోజున హుజురాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు ఈటల రాజేందర్ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగిందని అన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించిన బిజెపి నాయకులు గురువారం హుజురాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి పై పూర్తి ఆధారాలతో శుక్రవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాకు వస్తామని ప్రతి సవాల్ చేసి శుక్రవారం ఉదయం నియోజకవర్గానికి సంబంధించిన అభివద్ధి సమాచారంతో హుజురాబాద్‌కు బయలుదేరుతున్న మమ్మల్ని, మా కార్యకర్తలను అక్రమంగా పోలీసులతో అరెస్టు చేయించడం అప్రజాస్వామీకం అని ఆరోపించారు. చర్చలో మేము పాల్గొని నియోజకవర్గంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలను సమాజానికి తెలిపితే ఇటు కౌశిక్ రెడ్డి రాజకీయ సమాధి అని భావించి ఓటమి భయంతోనే పోలీసులతో అరెస్టు చేయించడని పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చ పేరిట శాంతి భద్రతలతో విఘాతం కలిగించే విధంగా వ్యవహరించిన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, సంపెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, కొమ్మ అశోక్, నర్సింహా రెడ్డి, గాజ మహేష్, రావుల సంపత్, స్వరూప, పల్లపు రవి, రాజ్‌కుమార్, జానీ, హరీష్, అఖిల్, వెంకటేష్, రాజ్‌కుమార్, కోమల్ రెడ్డి, రాము, సునీల్, లక్ష్మి, అరుణ, కౌసల్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి మోక్షం ఎప్పుడో..?

### ప్రమాదకరంగా మారిన రోడ్డు రాకపోకలకు అంతరాయం

రామడుగు, ప్రభాతవార్త:



కొన్ని రోడ్లు కొద్దిపాటి వర్షాలకే తెగి ప్రమాదకరంగా మారుతున్నాయి. అలాంటి కోవకు చెందినదే ఈ రోడ్డు.. రామడుగు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల వరకు అధికారులకు గతంలో తారు రోడ్డు వేశారు. రైతులు వద్దన్నారో లేదా కాంట్రాక్టర్లు వేయలేదో తెలియదు కానీ దాదాపు 100 మీటర్ల వరకు రోడ్డు వేయకుండా వదిలేశారు. దీంతో మట్టి రోడ్డు తరచూ ప్రతి వర్షాకాలం తెగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడి ఆ వైపు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. దీంతో అటువైపు నుంచి పాదచారులు రాత్రి పూట వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాగా ద్విచక్రవానాలపై వెళ్లే వారికి ఈ రోడ్డు నరకం చూపిస్తుందని ప్రతి ఏడాది ఇదే పరిస్థితి కావడం వల్ల గతంలోను వాహనాలు అదుపు తప్పి పడ్డ సంఘటనలు ఉన్నాయని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఇబ్బందిని గమనించి మరమ్మతులు చేపట్టాలని అక్కడి రైతులు ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### 12వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏ కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆద్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన వీఆర్ఏలకు పేస్కేలు, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాల జీవో విడుదల చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన హామీల జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలవి గొంతెమ్మ కోరికెలు కావన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు పెంట అంజయ్య, కనకం సమ్మయ్య, పెంట రాజేశం, జనతాదళ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కందుకూరి బాపుదేవ్, జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ కిన్నెర కొమురయ్య, జేఏసీ కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, డైరెక్ట్ రిక్రూట్ వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టిరవి, చందన, స్వాతి, మమత, శైలజ, సంపత్ వర్మ, గాజుల తిరుపతి, హరీష్, సురేష్, అందెరవి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కో కన్వీనర్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# మానేరు కాలువలో తుంగను తొలగించిన రైతులు

**- ముస్తాబాద్ మురుగు నీటిని కాలువలోకి వదలకూడదన్న రైతులు**

**- పోతుగల్ చాకరుదిబ్బ రైతుల పొలాలకు అందని(మా)నీరు**

**- స్వయంగా జేసీబీ సహాయంతో కాలువలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించుకున్న రైతులు**

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త :</u>

మండల కేంద్రంలోని మానేరు కాలువలోకి 18వ తూము వద్ద మురుగునీరు చేరి తుంగ, గుఱ్ఱపుడేక్క, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ వ్యర్థాలు, అనవసరమైన చెత్త చెదారంతో కాలువ నిండిపోయి పోతుగల్ చాకరుదిబ్బ ప్రాంత రైతుల పొలాలకు నీరందడం లేదని రైతులే స్వయంగా జేసీబీ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ3 కాలువవలోకి మురుగు నీరు చేరడం వల్లే ఉపాధిహామీ కూలీలతో ఈ సీజన్‌కు ముందే కాలువలో తొలగించాల్సిన వ్యర్థాలను తొలగించలేదని రైతులు ఆరోపించారు. మేము ఇప్పుడు జేసీబీ సమాయంతో వ్యర్థాలను తొలగించినా పూర్తిస్థాయిలో వ్యర్థాలు తొలగిపోలేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇకనైనా ఆధునిక యంత్రాలతో కాలువను శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అలాగే మురుగు(డ్రైనేజీ) నీరు కాలువలో కలవడం వల్ల ఆ నీటిలో పనిచేసే రైతులకు చర్మ వ్యాధుల సమస్యలు తలెత్తుతున్నాయని కావున ఆ నీటిని కాలువలో కలవకుండా చూడాలని వెంటనే కాలువను శుభ్రపరిచి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



## వారసంతకు వర్షం అడ్డంకి

<u>రుద్రంగి, ప్రభాతవార్త :</u>

రుద్రంగి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వారసంతకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రతి గురువారం వారసంత నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా మారింది. ఒక్కసారిగా సాయంత్రం వర్షం రావడంతో సంతకు కూరగాయలు అమ్మేందుకు వచ్చిన రైతులు, వ్యాపారస్తులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బంవదులు పడ్డారు. సంతలో భారీగా వర్షం నీరు పేరుకుపోవడంతో కూరగాయలు నీటిలో మునిగిపోయాయి. దుకాణాలకు చెందిన వస్తువులు సామాగ్రి తడిసి ముద్దయ్యాయి. వర్షంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు దుకాణదారులు వాపోయారు. ఇప్పటికైనా సంతకు కేటాయించిన స్థలంలో ప్రభుత్వం లేదా గ్రామపంచాయతీ గానీ రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మానాల గ్రామంలో పత్తి, మొక్కజొన్న పంటలు నీట మునిగాయి. రోడ్లపై భారీగా వర్షం ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కాంగ్రెస్ నిరసన

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>

పెట్రోల్, డీజిల్ గ్యాస్, నిత్యావసర ధరలు తగ్గించాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిప్పాపూర్ బస్టాండ్ ముందు నిరసన వ్యక్తం చేశారు. జెండాలు పట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో 400 రూపాయలు ఉన్న సిలీండర్ బిజెపి పాలనలో పదకొండు వందల రూపాయలు అయింది అన్నారు. కూరగాయలు, పాలు, నిత్యావసర ధరలు పెంచి చివరకు పిల్లలు చదువుకునే పుస్తకాలపైన జిల్లా మీద కూడా జీఎస్టీ విధిస్తూ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగలను మోసం చేసిందన్నారు. కేంద్రంలో బీజేపీ రాష్టంలో కేసీఆర్ పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోకాళ్లపై నిలబడి వీఆర్‌ఏల నిరసన

**- ప్రభుత్వం స్పందించేదాక ఆందోళన చేస్తాం**

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌ఏలు ఆందోళన చేపడుతుండగా ఈ మేరకు చందుర్తి మండల కేంద్రంలో వీఆర్‌ఏలు నిరసన దీక్షలు చేపట్టారు. శుక్రవారం మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏలకు పే స్కేల్ ఇవ్వాలని, అలాగే అర్హులైన వీఆర్‌ఏలను వీఆర్వోగా పదోన్నతి కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఆందోళనలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు విజయ, దివ్య, నిరంజన్, రాజయ్య, రామారావు, విజయ్, హైమద్, ఆమ్ జత్, జామలోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల అభ్యున్నతి కేసీఆర్‌తోనే సాధ్యం

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>

దళితుల అభ్యున్నతి కేసీఆర్‌తోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి అన్నారు. వేములవాడ పట్టణంలో 15 మంది లబ్ధిదారులకు శుక్రవారం దళితబంధు యూనిట్లను అందజేశారు. పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన వేల్పుల పోషణకు దళితబంధు ఇవ్వడంతో లేడీస్ ఎంపోరియం ఏర్పాటు చేసుకోగా శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ దళితుల కోసం అంబేద్కర్ కన్న కలలను కేసీఆర్ నెరవేరుస్తున్నారని తెలిపారు. కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మరిన్ని దళితబంధులు తీసుకువచ్చి దళితుల ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్‌రావు, వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్లు జడల లక్ష్మి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీని చాటుకున్న విద్యార్థులు

<u>రుద్రంగి, ప్రభాతవార్త :</u>

రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులు తమకు దొరికిన 15 గ్రాముల బంగారాన్ని ఉపాధ్యాయులకు అందించి నిజాయితీని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీలు గాజే గంగాభవానీ, దేశవేణి సాహిత్యలకు పాఠశాలకు వచ్చే దారిలో 15 గ్రాముల బంగారం దొరకడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి శంకర్‌కు తెలుపగా ఉపాధ్యాయులు బంగారం పోయిన వ్యక్తి గ్రామానికి చెందిన లింగంపెల్లి లక్ష్మిగా గుర్తించి గురువారం ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటిసి గట్ల మీనయ్య చేతుల మీదుగా లింగంపెల్లి లక్ష్మికి అందజేశారు. దొరికిన 15 గ్రాముల బంగారాన్ని ఉపాధ్యాయులకు అందించిన గంగాభవానీ, సాహిత్యల నిజాయితీని గుర్తించి వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, నాయకులు గంగం మహేష్, తర్రె మనోహర్, మంచె రాజేశం, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపిటిసి దారం కావ్యశ్రీ**

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>

తల్లిపాలతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మర్రిగడ్డ ఎంపిటిసి దారం కావ్యశ్రీ - బాల్‌రెడ్డి అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కావ్యశ్రీ బాల్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, అంగన్వాడీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మమత, ఆశా కార్యకర్త, రేణుక పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## సుంకరి ఇస్సాదారులను గుర్తించాలని నిరవదిక సమ్మె

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త :</u>

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ముందు సుంకరి ఇస్సాదారుల సంఘం తరపున తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిరవదిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకరి అసలుదారుల పర్మినెంట్ జీవోను వెంటనే రద్దు చేయాలని, సుంకరి ఇస్సాదారులను వీఆర్‌ఏలుగా గుర్తించాలని వారితో పాటు సమాన హక్కులను కల్పించాలని, జీతాలు అసలుదారుల ఖాతాల్లో కాకుండా విధులు నిర్వహించిన వారికే చెక్కుల రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మా డిమాండ్లు నెరవేరే వరకు నిరవదిక సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే మండల జిల్లా ఫోరాలు ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్సాదారుల ఫోరం మండగల అధ్యక్షులు తలారి రాజు రవీందర్, విజయ్, ఇస్సాదారుల సభ్యులు పాల్గొనగా వీరికి టియూసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర రాములుగౌడ్, పెద్దిగారి శ్రీనివాస్, మాజీ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి తదితరులు సంఘీభావం తెలిపారు.



# నేత కళాకారుడి అద్భుతాలు

- శాలువాపై సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల చిత్రాలు
- నేతన్న భీమా పథకంతో రూపొందించిన నేత కార్మికుడు




**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 05, ప్రభాతవార్త:** కార్మిక క్షేత్రంలోని నేత కళాకారులు అద్భుతాలు సృష్టిస్తున్నారు..సూదిలో దూరే చీర..దబ్బనంలో ఇమిడే చీర...పట్టు చీరలపై ప్రముఖుల చిత్రాలను తయారు చేస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. తాజాగా శాలువాపై ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల చిత్రాలను తయారు చేశాడు నేత కార్మికుడు. సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ శాలువాపై ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల చిత్రాలతో పాటు నేతన్నలకు భీమా పథకం కు సంబందించిన వివరాలను పొందుపర్చాడు. గతంలో మరమగ్గంపై పట్టు చీరల్లో చిత్రాలను వేసి వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాడు. మరమగ్గాలపై కళా చిత్రాలను వేస్తూ సిరిసిల్ల బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్నాడు. పట్టు చీరలను నేసిన హరిప్రసాద్ తన కళా నైపుణ్యంతో పట్టు చీరలపై వినాయకుడు, వెంకటేశ్వర స్వామి శంఖు, చక్రం చిత్రాలను వేశాడు. అప్పటి బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ చాముండేశ్వరి నాథ్ అతని కూతురు చిత్రాలను వేసి అబ్బురపర్చాడు. నేత కార్మికులకు నేతన్నకు భీమా పథకం అమలు చేస్తామని మంత్రి కెటిఆర్ ప్రకటించడంతో హరిప్రసాద్ గత నాలుగు రోజులుగా ఈ శాలువాను రూపొదించే పనిలో నిమగ్నమయ్యాడు. శాలువాపై రెండు వైపుల సిఎం, మంత్రిల పోటోలు మద్యలో నేతన్న విగ్రహం ఉంది. అలాగే నేతన్నకు భీమా పథకం అంటూ దేశంలో ఎక్కడ లేని విదంగా తొలిసారిగా తెలంగాణలో నేత కార్మికులకు భీమా పథకం, దురదృష్టవశాత్తు నేత కార్మికులు మరణిస్తే ఐదు లక్షల రూపాయల పరిహారం, నేత కార్మికులకు భీమాతో వారి కుంటుంబాలకు ఆర్థిక భరోసా, 60 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి నేత కార్మికడు ఈ పథకానికి అర్హులంటూ పెర్కోన్నాడు. ఈ సందర్బంగా హరిప్రసాద్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్బంగా మంత్రి కెటిఆర్‌కు ఈ శాలువాను అందజేయనున్నట్లు తెలిపారు. నేతన్నకు భీమా పథకం అమలు చేస్తుండడంతో ఈ శాలువాలో సిఎం, మంత్రిల పోటోలను రూపొదించినట్లు తెలిపాడు.



# దళితుల అభ్యున్నతికై శ్రమిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్

- తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితుల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, తెరాసా జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాముగుండం కార్పొరేషన్ పరిధిలో దళిత బంధు యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న మహాసంకల్పంతో సిఎం కెసిఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణ వేణి భూమయ్య, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్, నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, నీల గణేష్, పొన్నం లక్ష్మణ్, తానిపర్తి గోపాల్ రావు, నారాయణ దాసు మారుతి తదితరులున్నారు.

**హరిత తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం...:** హరిత తెలంగాణే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. 8వ విడత హరితహారంలో భాగంగా శుక్రవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్‌లో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆకు పచ్చమయంగా మార్చేందుకు సిఎం కెసిఆర్ తెలంగాణకు హరితహారం అనే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, బాలరాజ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు ఉన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం అమలేక్కడ...?

- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం - మెట్‌పల్లి వ్యాపారుల ఇష్టారాజ్యం
- నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న అధికారులు
- అవగాహన కల్పిండంలో విఫలం - నిత్యం ఆరుటన్నుల వేస్టేజి ఉత్పత్తి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ఎలాంటి వస్తువునైనా పాలిథిన్ కవర్లలో తెచ్చుకోవడం పరిపాటిగా మారిపోయింది. అయితే పొంచి ఉన్న పెనుముప్పును ఎవరూ గ్రహించలేకపోతున్నారు. పర్యావరణానికి హానికరమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు ప్లాస్టిక్ వాడకం కూడా కారణమని చాలామందికి తెలుసు. అయినప్పటికి దీని వాడకం ఆగడం లేదు. అందుకు నిదర్శనం మెట్‌పల్లి మున్సిపాలిటిలో పరిస్థితులే నిదర్శనం. పట్టణంలో రోజు సుమారు 30టన్నుల వరకు చెత్త వెలువడుతుండగా ఇందులో పాలిథిన్ కవర్లు ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలే ఆరుటన్నుల వరకు ఉంటున్నాయి.

**ఆచరణలో ఆమలేది?:** జూలై 1వ తేది నుండి 25రకాల ప్లాస్టిక్ వస్తువులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధం విధించిన విషయం విదితమే. 120మైక్రాన్ల కన్న తక్కువ మందం ఉన్న కవర్లను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. అయితే నిషేధిత పాలిథిన్ కవర్లను వాడకుండా మున్సిపల్ ఆధికారులు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదు. నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారాని, ఆడదపాడద విధిస్తున్న జరిమానాలు తప్ప..పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

**నిబంధనలు ఏం చెబుతున్నాయంటే...:** పాలిథిన్ కవర్లు విక్రయించిన వారికి మొదటిసారి రూ.5వేల నుండి రూ.50వేల వరకు జరిమానా విధించాలి. రెండోసారి పట్టుబడితే రూ.1లక్ష వరకు ఫైన్ వేయడంతో పాటు దుకాణం లైసెన్స్ రద్దు చేయాలి. వినియోగదారులకు రూ.500జరిమానా విధించాలి. నిబంధనలు అమలుకు నోచుకోకపోవడంతో సూపర్ బజార్లు, కూరగాయల మార్కెట్లు, టిఫిన్ సెంటర్లు,హోటళ్ళు, పానిపురి బండ్లు, వీధి వ్యాపారులు విచ్చలవిడిగా పాలిథిన్ కవర్లు వినియోగిస్తున్నారు. నూతన మార్గదర్శకాలు అమలులోకి వచ్చిన తర్వాత కేవలం రూ.10వేల వరకు మాత్రమే జరిమానా విధించినట్లు తెలుస్తోంది.

### పట్టించుకోవడం లేదు : దోమకొండ రమేష్, మెట్‌పల్లి



ప్లాస్టిక్ నిషేధం గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ నిరోధానికి మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయించే వ్యాపారులకు భారీగా జరిమానాలు విధించాలి. వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయాలి. ఫంక్షన్ హాల్స్ వద్ద ప్రత్యేక నిఘాతో ప్లాస్టిక్ వాడకుండా చేయాలి

### రూల్స్ అతిక్రమిస్తే చర్యలు : జి. మహేశ్వర్‌రెడ్డి, శానిటరి ఇన్స్‌పెక్టర్, మెట్‌పల్లి



నిషేధిత పాలిథిన్ కవర్లను విక్రయించిన, వినియోగించిన జరిమానాలు విధిస్తాం. పట్టణంలో వ్యాపార సముదాయాలు తరుచూ తనిఖీలు నిర్వహిస్తున్నాం. మున్సిపల్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నాం. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా సహకరించి చేతి సంచులు వాడాలి.

# దుర్గా భవానీ ఆలయంలో వరలక్ష్మి పూజలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని శ్రీ దుర్గా భవానీ ఆలయంలో నిర్వహిస్తున్న శ్రావణమాసోత్సవాలలో భాగంగా వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి సంపూర్ణ అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు, కుంకుమ పూజలను నిర్వహించారు. దుర్గా భవాని అమ్మవారు వరలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన కృష్ణ శర్మ అమ్మవారికి విశేష హరతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో అమ్మవారికి దర్శించుకుని ఒడిబియ్యం, చీరె, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా వరలక్ష్మి శుక్రవారం పూజలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వరలక్ష్మి శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి ఆలయంలో స్థానాచార్యులు అప్పాల భీమాశంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వరలక్ష్మి శుక్రవారం పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు మహాలక్ష్మి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, కుంకుమ పూజలు చేసుకున్నారు.

# అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న జమ్మికుంట పోలీసులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని దుబ్బా మల్లన్న ఆలయంలో హుండీ పగలగొట్టి జూలై నెల 16, 30వ తేదిలలో వరుస దొంగతనాలకు పాల్పడ్డ ఇద్దరు అంతర్రాష్ట దొంగలను జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.... మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన మంగేష్ బాబా రావు మేహతే (27), రమేష్ బందు మేహతే అనే ఇద్దరు వ్యక్తులు గత రెండు సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణంలో నివసిస్తూ మేస్త్రీ పనిచేస్తూ జీవిస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకా దొంగతనాన్ని మార్గంగా ఎంచుకుని సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని దుబ్బ మల్లన్న ఆలయంలో హుండీ పగలగొట్టి గత నెలలో రెండు సార్లు దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 1వ తేదిని టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలో చిన్న కిరాణం షాపు నిర్వహింస్తున్న ఒక సెల్‌ఫోన్, 600 రూపాయల నగదును ఈ నిందితుడు ఎత్తికేల్లినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుకాల నివాసం ఉంటున్న ఆకారపు కుమార్ అనే కంసాలి ఇంట్లో చొరబడి 1. సంసాంగ్ సెల్‌ఫోన్, 2. 9వేల రూపాయల నగదును అపహరించినట్లు 3. హుజురాబాద్ రోడ్డులో గల అన్నపూర్ణ మెస్‌లో 3వేల నగదును దొంగలించినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లి గ్రామంలో పోలీసు వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో వీరిద్దరు పోలీసులు చూసి పారిపోతుండగా నిందితులను హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు, కానిస్టేబుల్ రహీం చాకచక్యంగా పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించినట్లు జమ్మికుంట పట్టణ సిఐ కే. రామచందర్ రావు తెలిపారు. దొంగను పట్టుకునే క్రమంలో కొత్తపల్లిలో ఉన్నటువంటి సిసి కెమెరాలు పోలీస్ సిబ్బంది చాకచక్యం, సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అత్యాధునిక టెక్నాలిజిని ఉపయోగించి పోలీసును దొంగను పట్టుకున్నారని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా దొంగను పట్టుకున్న సిబ్బంది ఎస్ఐ యూనిస్ అహ్మద్ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు, కానిస్టేబుల్ రహీం, టెక్నికల్ ఇంచార్జి అనిల్, హోంగార్డ్ మహేష్‌ను సిఐ అభినందించారు. సిసి కెమెరాలు ఉండడం వల్ల దొంగలను పట్టుకోవడం సులభతరం అయ్యిందని, కాబట్టి పట్టణంలోని వ్యాపారస్థులు అందరూ కూడా తప్పకుండా సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సిఐ సూచించారు.



# అల్ఫోర్స్‌లో శ్రావణ శోభ

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ట్‌లో శ్రావణ శోభ మహోత్సవాన్ని పండుగ వాతవారణంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి హాజరై పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడారు. శ్రావణమాసంలో కుటుంబ సభ్యులంతా కలిసి వారి ప్రేమను, ఆప్యాయతను సామూహికంగా ఏర్పరచుకుని వనభోజనాలకు వెళ్లడం గొప్ప అనుభూతినిస్తుందన్నారు. శ్రావణ శుక్రవారం





వరలక్ష్మి వ్రతాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారని తెలిపారు. వేడుకలలో విధ్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

**అల్ఫోర్స్ టైనిటాట్స్‌లో..:** వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్‌లో పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రత వేడుకలు నిర్వహించబడ్డాయి. చిన్నారి విధ్యార్థినిలు అష్టలక్ష్మి వేషధారలో అందరినీ అలరించారు. నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పూజలతో, పాటలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మంచిర్యాల ఎమ్మెల్యే, కలెక్టర్ భారతి హోరళ్లికేరి, జాయింట్ కలెక్టర్, ఎన్టీపిసీ డిఎం , ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి చదువుతున్న చిన్నారి కె.హాస్యశ్రీ నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. చిన్నారిని అల్ఫోర్స్ పాఠశాలల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి అభినందించారు.

# భగవతిలో వరలక్ష్మి వ్రత వేడుకలు



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత ప్రత్యేకతను పురస్కరించుకుని స్థానిక భగవతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు అష్టలక్ష్మి వేషధారణలో అలరింపజేశారు. ఆది, ధన, ధాన్య, ధైర్య, విజయ, సంతాన, వరలక్ష్మి వేషధారణలో వచ్చిన చిన్నారులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవగా వారు చేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.రమణ రావు చిన్నారులను అభినందించారు. కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి తదితరులున్నారు.

# ఉద్రిక్తంగా మారిన బహిరంగ చర్చ

## - బిజెపి నాయకుల అరెస్ట్

**హుజురాబాద్, ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల క్రితం టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ విలేకరుల సమావేశంలో సవాల్ విసిరారు. దానికనుగుణంగానే శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద వేదిక ఏర్పాటు బహిరంగ చర్చకు ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ అవసరం లేదని, తాము వస్తామంటూ గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేశారు. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి పెద్ద ఎత్తున టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య బహిరంగ చర్చ ప్రదేశానికి చేరుకున్నారు. మందుగా ఊహించినట్లు ఈటెల రాజేందర్ బహిరంగ చర్చకు స్థాయిలేని వ్యక్తితో రానని చెప్పి రాలేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఈటెల రాజేందర్‌కు అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకనే రాలేదన్నారు. దాదాపు 17 సంవత్సరాలు శాసనసభ్యులుగా ఉండి రెండు పర్యాయాలు మంత్రిగా ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. అంతే కాక తన సొంత మండలమైన కమలాకర్ కూడా కనీసంకి బస్టాండ్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈటెల రాజేందర్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. తన సవాల్‌ను స్వీకరించకుండా రాకపోవడమే ఈటెల రాజేందర్ ఓడిపోయినట్లు అని



అన్నారు. దమ్ముంటే కేంద్రం నుంచి 100 కోట్ల రూపాయలు నిధులు తీసుకువస్తే తాను ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి 150 కోట్లు హుజురాబాద్ అభివృద్ధికి తీసుకువస్తానని మరోసారి సవాల్ విసిరారు. ఒక్కసారిగా బిజెపి కార్యకర్తలు సభా ప్రాంగణం వైపు దూసుకు వచ్చారు. అప్రమత్తమైన పోలీసులు బిజెపి నాయకులు కార్యకర్తలను నిలువరించారు. దీంతో ఒక్కసారిగా హుజురాబాద్ ప్రధాన చౌరస్తా ఉద్రిక్తంగా మారింది. కాసేపు బిజెపి నాయకులు నినాదాలతో హోరెత్తించారు. టిఆర్ఎస్ నాయకులు సైతం ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు. పోలీసులు బిజెపి నాయకులను , కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

# నిత్యావసరాల ధరలపై జీఎస్‌టిని రద్దు చేయాలి

## - కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** నిత్యావసరాల ధరలపై జీఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పిసిసి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిత్యావసరాలపై జీఎస్టీని పెంచి పేద ప్రజలను మరింత పేదరికంలోకి నెడుతున్నారని వాపోయారు. దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్యం, నిత్యావసర వస్తువుల ధరల పెంపు, వాటిపై జీఎస్టీ పెంపు, నిరుద్యోగం, అగ్నిపథ్, వరదలలో నష్టపరిహార చెల్లింపులో ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. వరదలతో పంట, ప్రాణ, ఆస్తి నష్టం అంచనా వేయడానికి ఇప్పటివరకు అధికారులు వచ్చిన ధాఖలు లేవన్నారు. పాల ఉత్పత్తులపైన జీఎస్టీ పెంచడం సరికాదన్నారు. జీఎస్టీ పన్నులు లేకుండా మార్కెట్‌లో ఒక వస్తువు కూడా లభించడం లేదన్నారు. జీఎస్టీని పెంచి పేద ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టి వేస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు శ్రావణ్ నాయక్, అబ్దుల్ రహమాన్, సయ్యద్ అఖిల్, ఎస్ఎల్ గౌడ్, సలీముద్దీన్, రామిడి తిరుపతి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, పోరండ్ల రమేశ్, నందగిరి రవీంద్రచారి, మొరంపల్లి రమణారెడ్డి, సిహెచ్ అనంతరెడ్డి, పసుల వెంకట్, ముక్క భాస్కర్, మామిడి సత్యనారాయణ, నాగరాజు, దన్నా సింగ్, చాంద్, షహిన్షా, నదీమ్, గోపాల్, అజ్మత్, హనీఫ్, రమేశ్, వెంకట్‌రెడ్డి, ఓదెలు, కుంభాల రాజ్‌కుమార్, , నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# సమాచార హక్కు చట్టం కేసుల పరిష్కారానికి చర్యలు

## - రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ మహ్మద్ అమీర్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రెవెన్యూ తదితర శాఖలలో సమాచార హక్కుచట్టం కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డాక్టర్ మహ్మద్ అమీర్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖలలో ఉన్న సమాచార హక్కు చట్టం కేసుల పరిష్కారంపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో కేసుల పరిష్కారం కోసం జిల్లాలలో ప్రత్యేక క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని , అందులో భాగంగానే శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల ధరఖాస్తుదారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గతంలో సమాచార హక్కు చట్టం ఫిర్యాదులు హైదరాబాద్‌కు రావడం కోసం తీవ్రంగా ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం ప్రజలకు




అందుబాటులో ఉండే విధంగా వారి కోసం జిల్లాలలో విచారణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, కలెక్టరేట్ ఏవో లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని నాఫ్స్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిదిలోని 8వార్డులో అయిల్ పామ్ తోటలో పామాయిల్ మొక్కలను నాఫ్స్కాబ్ కొదురి రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ , రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అనుక్షణం అలోచించే రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. రైతుల కోసం 24 గంటల కరెంటు అందిచడం జరుగుతుందని తెలిపారు. వరికి బదులు అయిల్ పామ్ తోటలు సాగు చేసుకోవాలని సూచించారు. అయిల్ పామ్ పరిశ్రమల యజమానులతో మాట్లాడి మన ప్రాంతంలో పామాయిల్ పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని పంటలు చేతికి వచ్చిన తరువాత రుణాలు చెల్లించేలా వెసులుబాటు కల్పించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సబ్సిడి ద్వారా అందిస్తున్న డ్రిఫ్ ఇరిగేషన్ పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ తోటలో వినయెగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్రను విజయవంతం చేయాలి

## - మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్

**వేములవాడ, ప్రభాతవార్త :** ఈ నెల 9వ తేదీ నుండి జిల్లాలోని గంభీరావుపేట నుండి మొదలు పెట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఏఐసిసి ఆదేశాల మేరకు రాజాధిక్ అమృత్ ఉత్సవాల సందర్భంగా పాదయాత్ర చేపడుతున్నామన్నారు. పాదయాత్రకు సంబంధించి శుక్రవారం స్థానిక నాయకులు ఆది శ్రీనివాస్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9వ తేదీ నుండి ప్రారంభం కానున్న పాదయాత్ర 18తో ఎల్కతుర్తి గ్రామంలో ముగుస్తుంది అన్నారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎంపీ బండి సంజయ్, అంతకు ముందు ఉన్న ఎంపీ వినోద్ కుమార్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. జిల్లాలో అనేక సమస్యలు పెరిగిపోయాయని సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజన్నను దర్శించుకొని సంవత్సరానికి 100 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తూ నాలుగు వందల కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని ఏలూరు గడిచినా ఇప్పటి



వరకు ఒక రూపాయి అభివృద్ధి కూడా జరగలేదన్నారు. మిడ్ మానేరులో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటి వరకు పూర్తి పరిహారం అందించలేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, పట్టణ, అర్బన్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ శుక్రవారంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి ఎంపిడివో, ఎంపివో

<u>.ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో మండల ప్రత్యేక అధికారి జగన్ మోహన్ రెడ్డి పాల్గొని గ్రామంలో సందర్శించారు. ఎంపిడివో జి. సత్తయ్య, గోపరపల్లి గ్రామంలో సందర్శించారు. ఎంపివో అబ్దుల్ వాజీద్ పెద్ద కొమిరే, జీలకుంట, భీమరపల్లి, ఇందుర్తి, రూపు నారాయణ పేట గ్రామాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి జగన్ మోహన్ రావు ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో ఎండి. వాజీద్‌లు ఈ సందర్భంగా గ్రామస్థులకు తడి, పొడి చెత్తపై మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి శుక్రవారం స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి గ్రామం ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ళ కులాయిలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని గుంతలలో మురుగు నీరు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమ లార్వా ఎక్కువగా తయారై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో మహిళలు ప్లాస్టిక్ కవర్లను కాలపెట్ట వద్దని, వాటిని కాలపెడితే వచ్చే పొగ మనం పీల్చుకున్నట్లయితే క్యాన్సర్ వ్యాధీ వస్తుందని, దయచేసి మహిళలు ప్లాస్టిక్ వస్తువులను కాలపెట్టదని, ఇండ్లలో మహిళలు రెండు సంచులను ఏర్పాటు చేసుకోవాలని ఒక సంచిలో ప్లాస్టిక్ సంబంధించిన కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లు, సీసపు వస్తువులను ఒక సంచిలో ఇంకొక సంచిలో కుళ్ళిపోయే పదార్ధాలు అంటే చెత్తాచెదారం కాగితాలు ఒక సంచిలో వేయాలని, గ్రామ పంచాయితీ వాహనం వస్తుందని సిబ్బందికి అందించాలని మహిళలకు తెలిపారు. ఇలా చేస్తే ఆరోగ్యవంతమైన గ్రామాలే కాకుండా గ్రామాలు స్వచ్ఛంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కర్క మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, అంకం రమేష్ రెడ్డి, కలపెల్లి సరిత రవి, వివిధ గ్రామాల కార్యదర్శులు మధు కిరణ్, వార్డు సభ్యులు, పని మాధవి సుదర్శన్, ఆశా వర్కర్ శారద, వివిధ గ్రామాల ఆశ వర్కర్లు, మహిళా సంఘాలు, అంగాన్‌వాడీ టీచర్స్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి జమ్మికుంట పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

బిజెపి జమ్మికుంట పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా నాయకులు



ఇటుకల స్వరూప, గర్రెపల్లి నిరూప రాణిలు మాట్లాడుతూ... చర్చకు రమ్మని చెప్పి అవివేకంగా మాట్లాడిన కౌశిక్ రెడ్డి ఉదయం హుజురాబాద్ బయటుదేరుతుండగా బిజెపి నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. చర్చకు వచ్చిన బిజెపి దళిత మహిళా నాయకురాలిని అక్కడ కూడా అరెస్టు చేయడం కౌశిక్ రెడ్డి మూర్ఖత్వానికి సిగ్గు చేటు అని, ఈటల రాజేందర్ చెప్పిన సందేశాన్ని కార్యకర్తలు సంయమనం పాటించి హుజురాబాద్‌లో తన స్వార్ధానికి ప్రజల మధ్య చిచ్చు రేపుతున్న కౌశిక్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకల స్వరూప, గర్రెపల్లి నిరూప రాణి, కొండ్ర సులోచన, కనుమల లక్ష్మి, జీడి అరుణ, కనకం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ గౌడ్

### -- సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తాం అన్న ప్రకటనపై హర్షం

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

సర్ధార్ సర్వాయి పాపన్న 372వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని సిఎం కేసీఆర్ ప్రకటనను స్వాగతించడం జరుగుతుందని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఓదెలలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి అధికారంగా నిర్వహిస్తామని అనడం అభినందనీయమని అన్నారు. ప్రతి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎన్నో పోరాటాలు చేశామని, కేసీఆర్ ఉద్యమకారుడు కాబట్టే పాపన్న జయంతిని అధికారికంగా చేయాలని నిర్ణయించారని అన్నారు. పాపన్న జయంతి ఉత్సవాలకు 10 లక్షలు ప్రకటించడం హర్షనీయమని అన్నారు. గత కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు అసలు గౌడ కులస్థులకు ఎలాంటి మేలు చేయలేదని అన్నారు. గౌడ సంఘాలు ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గౌడ సోదరులకు 50 సంవత్సరాలు నిండిన వారికి 2 వేల పింఛన్ అమలు చేస్తుందని అన్నారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి మరణిస్తే 5 లక్షలు, అంగవైకల్యం పొందితే 2 లక్షలు ప్రమాద భీమా అమలు చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ అన్నారు. తాటి, ఈత చెట్ల పన్ను రద్దు చేశారని, గ్రామాలలో 5 ఎకారల భూమిని గౌడ సొసైటికి చేశారని అన్నారు. తెలంగాణలో నిరా పాలసీ అమలు చేస్తున్నారని, బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపులలో గౌడ కులస్థులకు అవకాశం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్, ఉప సభాపతి పద్మరావు గౌడ్, మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# ముందస్తు బిజెపి నేతల అరెస్టు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

హుజురాబాద్ పట్టణంలో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే



ఈటల రాజేందర్ మధ్య శుక్రవారం నియోజకవర్గ అభివృద్ధి చర్చ వేదిక కు బిజెపి నాయకులు రామిడి ఆదిరెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి, నరేష్, గౌతమ్ రెడ్డిలు తరలి వెళ్ళకుండా పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేసి పూచికత్తుపై విడుదల చేశారు.

**అక్రమ అరెస్టుపై దిష్టిబొమ్మ దగ్ధం....**

బిజెపి నేతలు చర్చలకు వెళ్లే సమయంలో బిజెపి నేతలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు పెద్ది మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, దామోదర్ రెడ్డి, సర్పంచులు బాబు రావు, జ్యోతి, సురేందర్ రెడ్డి, గోపినాథ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఏలు

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండల తహాశీల్ధార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న



విఆర్ఏలు నేటికి 12వ రోజు కావడంతో గురువారం మోకాళ్ళపై సమ్మె చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వెలిసిన మహేష్ మాట్లాడుతూ... కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విఆర్ఏలకు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన హామీలను వెంటనే నేరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండలం విఆర్ఏ జేఏసి కమిటి మండల అధ్యక్షులు వెలిషని మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షులు ఉప్పుల రాజ్‌కుమార్, ఎస్. భాస్కర్, కోశాధికారి రాపెల్లి శ్రీనివాస్, పోతుల స్వామి, అన్వర్, రవీందర్, సురేందర్, సృజన, రాములు, శ్యామల, సారయ్య, శ్రీనివాస్, అనిత, సురేష్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గుర్తు తెలియని యాచకుడి మృతి

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

కొండగట్టు దేవస్థానం ప్రాంతంలో గత 10 ఏళ్ళుగా బిక్షాటన చేస్తూ జీవిస్తున్న గుర్తు తెలియని యాచకుడు శుక్రవారం మృతి చెందిన సంఘటన ఇది. మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల మేరకు సదరు వ్యక్తి రెండు రోజుల నుండి ముత్యంపేట గ్రామానికి చెందిన నరంగుల గంగస్వామి ఇంటి ఆవరణలో రాత్రి నిద్రిస్తున్నడని, కాగా శుక్రవారం ఆయన తీవ్ర అనారోగ్యం, ఆకలితో చనిపోయినట్లుగా భావిస్తు న్నారు. ఈ మేరకు గంగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవాన్ని జగిత్యాల ఆసుపత్రి మార్చు రీలో భద్రపరిచినట్లు, తెలుపు రంగు బనియన్, బ్లూ కలర్ లుంగీ ధరించిన ఇతనికి సంబంధించి తెలిసిన వారు ఎవరైనా మల్యాల సిఐ లేదా ఎస్ఐ సెల్ నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్ఐ చిరంజీవి కోరారు.



# సీజనల్ వ్యాధుల నివారణకై డ్రై డే కార్యక్రమం

<u>కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:</u>

డివిజన్ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సీజనల్ వ్యాధుల నివారణకు గాను డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం షే ఖాన్ నగర్‌లో ఇంటి ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించి ఇళ్ళలో ఉన్న కూలర్లలో, కుండలలో, పాత టైర్లలో, డ్రమ్ములో నిల్వ ఉన్న నీరును పారపోయడం జరిగిందని 18వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి - కృష్ణ గౌడ్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..... ఇంకా ఎవరైనా బూస్టర్ డోస్ వేసుకోని వారు ఉంటే వెంటనే వేసుకోని కరోనా బారిన పడకుండా ముందస్తుగా జాగ్రత్త వహించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డివిజన్ ప్రజలందరిని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఏఎన్ఎం విజయ, పాల్గొన్నారు.



# పుట్టిన బిడ్డకు తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

పుట్టిన బిడ్డకు తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మల్యాల మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పుట్టిన బిడ్డకు తల్లిపాలు



అమృతమని, అంగాన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగాన్‌వాడీ టీచర్లు, లక్ష్మి, శ్రీజతో పాటు పాఠశాల హెడ్ మాస్టర్ పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన దొంగలించిన బైక్...???

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>
మల్యాల మండల కేంద్రంలో గుర్తు తెలియని ఆగంతకుడు దొంగలించిన బైక్ పోలీసులకు చిక్కినట్లు సమాచారం. గురువారం తెల్లవారుజామున సతీష్ అనే వ్యక్తి ఇంటిలోని షైన్ బైక్ ఆగంతకుడు ఎత్తుకపోవడంతో మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా పలువురి ఇళ్ళలో గేటు తెరిచి చోరీలకు దుండగులు ప్రయత్నించి విఫలయత్నం చేశారు. దీంతో పోలీసులు వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి కెమెరాలతో నిక్షిప్తమైన పలు ఆధారాలను పరిశీలించారు. దీంతో ముగ్గురు వ్యక్తులు అనుమానస్పందంగా కనిపించడం, పోలీసులు వెంటనే గట్టి నిఘా ఏర్పాటు చేశారు. కాగా అపహరణకు గురైన బైక్ పోలీసులు నిర్వహించిన విస్తృత తనిఖీల్లో పట్టుబడినట్లు తెలిసింది. అంతేకాకుండా దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

**-- ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు....**

మండలంలో అనుమానస్పద వ్యక్తుల కదలికలపై నిఘా వేసినట్లు, అసాంఘిక శక్తులు అనుమానుతులపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వివిధ ప్రాంతాలలో సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ మంద చిరంజీవి కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం

<u>ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :</u>
ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం గొల్లపల్లిలోని ఇందిరమ్మ కాలనీలోని నిరుపేదలకు



మరియు బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వంగల రవీందర్, జోన్ చైర్మన్ నంది కిషన్, ట్రెజరరీ నాయిని భాస్కర్‌రెడ్డి, డ్రిస్టిక్ట క్యాబినేట్ మెంబర్ ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ బాధ్యులు మరియు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు లయన్ చిదుగు గోవర్ధన్‌గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లయన్ కొండాపురం బాల్‌రెడ్డి, వనం ఎల్లయ్య, మాద లక్ష్మీనారాయణ, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, పెంజర్ల రవి, పాటి దేవయ్య, రాజం రాజేష్, పెంజర్ల శ్రీనివాస్, బొబ్బిలి సంఘం రెడ్డి, పాలోజీ శ్రీనివాస్, ఉచ్చెడి కిషన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బొమ్మన వేణి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల సమ్యసలను పరిష్కరించాలి

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>
విఆర్ఏల డిమాండ్‌లు న్యాయబద్ధమైనవి అని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పాతూరి మహేందర్ రెడ్డి అన్నారు. విఆర్ఏలు నిరవదిక సమ్మె శుక్రవారం నాటికి 12 రోజు చేరిందన్నారు. నిరవధిక సమ్మెకు టిపిటిఎఫ్ సంఘిభావం తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో కింది స్థాయి ఉద్యోగాలుగా ఉంటు సమగ్ర కుటుంబ సర్వే నుండి నేటి దళిత బంధు వరకు అనేక సర్వేలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవడంలో ప్రధాన భూమిక పోషించడం జరిగిందన్నారు. గతంలో అనేక రుపాల్లో శాంతియుతంగా పోరాటాలు చేసిన పట్టించుకోలేదని అరోపించారు. అసెంబ్లీలో సిఎం కెసిఆర్ ప్రకటించిన పేస్కెల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు తదితర డిమాండ్లలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సంఘిబావంలో జిల్ల అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి, రమానాథ్ రెడ్డి, విఆర్ఏ జెఎసి జిల్లా ఉపాధ్యాక్షుడు సిలివేరు ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు సిరిగిరి నవీన్ కుమార్, మండల అధ్యక్షుడు కంపెల్లి నర్సయ్య, భాను, శ్రీకాంత్, మహేష్, చంద్రకళ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>
పెంచిన నిత్యవసర సరుకుల వెంటనే తగ్గించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల సత్యనారయణ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్



ఎదుట కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి పిలుపు మేరకు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. పెంచిన పెట్రోలు, డిజిల్, నిత్యవసర సరుకులను వెంటనే తగ్గించాలి అన్నారు. దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్యం, జిఎస్టి పెంపు, నిరుదోగ్యం, అగ్నిపథ్ వంటి వాటితో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసునందని అన్నారు. ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, అకునూరి బాలరాజు, వంగ కిరణ్, సంగీతం శ్రీనాథ్, దొమ్మటి నర్సయ్య, హమీద్, బాల్ రెడ్డి, జలగం ప్రవిణ్, లింగల భూపాతి, నక్క నరసయ్య, భాను, వెంగళ అశోక్, సతీష్ నాయకులు పాల్గొన్నారు.

## ఓబిసి మహాసభ పోస్టర్ అవిష్కరణ

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>
ఓబిసి సమస్యల పరిష్కరానికి చలో డిల్లి కార్యక్రమాన్ని విజయవతం చేయాలని బిసి విద్యార్ధి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ అన్నారు. శుక్రవారం చలో డిల్లి ఓబిసి మహాసభ వాల్ పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ బిసి సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ నాయకత్వంలో డిల్లీకి వెళ్లాడం జరుగుతుందని అగస్టు 7 సాయంత్రం 6గంటలకు ఓబిసి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బిసి ప్రతి నిధులు విద్యార్ధిని విద్యార్థులు పార్లమేంట్ ముట్టడి జరుగుతుందని తెలిపారు. దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్ధిక రాజకీయ, రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ వాల్ పోస్టర్ అవిష్కరణలో ఇల్లందుల ప్రకాష్, నరేష్, గణేష్, నీరజ్, నవీన్, కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన రచయిత వాసరవేణి

<u>ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :</u>
సిరిసిల్లలోని బిసి స్టడీ సర్కిల్‌ను బిసి సామాజిక, సాంస్కృతిక చైతన్య వేదిక అధ్యక్షుడు, బాలసాహితీవేత్త డాక్టర్ వాసరవేణి పర్శరాములు శుక్రవారం సందర్శించారు. సిరిసిల్లలో బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామిని సాదరంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసిన మంత్రి కేటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి యువత, విద్యార్థులకు తెలంగాణ వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధి శిక్షణ కేంద్రం చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, స్వామిగౌడ్, హరీష్, ఎనగందుల నర్సింహులు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేములవాడ కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్; ఆలయ పిఆర్‌వో చంద్రశేఖర్ అర్చకులు ఉన్నారు.



## మల్యాలలో తల్లిపాల వారోత్సవాలు

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సంధ్య గర్భవతులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వర్షానికి కొట్టుకుపోయిన కొత్తపేట రహదారి

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>
చందుర్తి మండలం మారుమూల గ్రామమైన కొత్తపేట రహదారి



గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొట్టుకుపోయింది. గత 15 రోజుల కింద కురిసిన వర్షానికి రహదారి కొట్టుకుపోగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మించారు. భారీ వర్షాలతో రహదారి కొట్టుకుపోవడంత మళ్లీ వారం రోజుల క్రితం ప్రభుత్వం నిధులు లక్షల 50 వేలతో పైపులు వేసి రహదారిని నిర్మించారు. భారీ వర్షానికి రహదారి కొట్టుకుపోవడంత రహదారికి వెచ్చించిన నిధులు నీళ్లలో కలిసిపోయాయి. ఇప్పటికైనా ఈ ఒర్రె ప్రాంతంలో కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యపై పట్టు సాధించాలి: ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త

విద్యపై పట్టు సాధించాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. మండలంలోని మావల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని సవారీ బంగ్లా షెడ్ ప్రారంభించారు.అనంతరం 9లక్షలతో లైబ్రరీ భవన నిర్మాణానికి అదనపు సౌకర్యాలు కల్పిస్తూ భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని మతాలను గౌరవిస్తూ వాటి ఔన్నత్యాన్ని చాటడం జరుగుతుందన్నారు. మొహరం పండుగ అనేది మత సామరస్యానికి నిలయంగా మారుతుందన్నారు. ఒక పక్క మొహరం, వరలక్ష్మీ మాత ఆశీర్వాదంతో ప్రజానీకానికి అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలు సాధించాలని కోరుకోవడం జరిగిందన్నారు. నేటి యువత చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ముందు ముందు వచ్చే ఎలాంటి పోటీ పరీక్షలకు అయినా విద్యాపరంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నల్ల వనిత, ఎంపీపీ ఈశ్వరీ, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, సర్పంచ్ ప్రమీల, ఉప సర్పంచ్ మహేందర్‌యాదవ్, నాయకులు నల్ల రాజేశ్వర్, దంగిలి రాజేశ్వర్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త





## డీఎంహెచ్‌ఓను కలిసిన పట్నాపూర్ గ్రామస్తులు

బోథ్, ప్రభాతవార్త

మండలంలోని పట్నాపూర్ గ్రామస్తులు శుక్రవారం డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్‌ను ఆదిలాబాద్ జిల్లా కార్యాలయంలో కలిశారు. ఇటీవల అర్థ లైఫ్ కేర్ ప్రయివేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సహకారంతో రక్త హీనత సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. వాటి రిపోర్ట్ నివేదికను సర్పంచ్ డీఎంహెచ్ఓకు అందజేశారు. ఆదివాసీలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ ఆశ, యశోద పాల్గొన్నారు.



## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో శ్రావణ మాసంలో వచ్చే మొదటి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయబద్ధంగా విద్యార్థులందరూ చీరలు కట్టుకొని భారతదేశ సాంప్రదాయాన్ని ఒక మెట్టుగా వేసుకొని ముందుకు సాగుతున్నారు. ఈసందర్భంగా సరస్వతీ శిశు మందిర్ అధ్యాపకులను, విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగారెడ్డి, ఆశ అగర్వాల్, విజయ్, విద్యారాణి, సింధుతాయి, ఉమా సుహాసినిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తలమడుగు, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు వందల సంఖ్యలో మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శుక్రవారం యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. చిన్నన పిల్లల బానిసత్వం, వీధి పిల్లలపై, అనాథ పిల్లలపై రోడ్లపై అడుక్కునే పిల్లలపై,పోక్సో చట్టాలు, చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకోవడం తదితర అంశాలపై సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ ఈ చంద్రమౌళి తెలిపారు. ఈకార్యక్రమంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సైలు రమేశ్, బాకీ తదితరులు పాల్గొన్నారు.



## శనివారం సిరికొండ బంద్‌కు బీజేపీ పిలుపు

సిరికొండ, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రధాన మంత్రి మోడీ సానుకూలంగా ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించనందుకు నిరసనగా ఈనెల 6న చేపట్టిన జిల్లా బంద్‌కు మద్దతుగా మండల బంద్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ పేర్కొన్నారు. ప్రజలందరూ బంద్‌కు సహకరించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన అనిల్ జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుమారి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వీఆర్ఏ నారాయణ, బిక్క బక్కన్న కుటుంబాలను శుక్రవారం అనిల్ జాదవ్ పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట తులసిదాస్, అరుణ్‌గౌడ్, నిలేష్, అడెల్లు, కమలాకర్‌రెడ్డి ఉన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న అనిల్ జాదవ్

## ఘనంగా జడ్పీటీసీ కుమారుడి పుట్టిన రోజు వేడుకలు

లక్ష్మణచందా,ప్రభాతవార్త

జడ్పీటీసీ ఒక రాజేశ్వర్ కుమారుడి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మ జ్యోతి బాపులే పాఠశాల రాచపూర్ (సోఫీనగర్) నిర్మల్ నందు పాఠశాల విద్యార్థులకు వ్యక్తి గత శుభ్రత మరియు పరిసరాల శుభ్రత పాటించాలని విద్యార్థులకు చెత్త బుట్టలను చెత్త చటాలను చిపిర్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఒక రాజేశ్వర్, ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్, ఏటిపి సురేష్, ప్రసాద్, రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రికి వినతి

సిరికొండ,ప్రభాతవార్త

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమయ్య, బసవపున్నయ్యల సహకారంతో ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు టి. సురేందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి పర్వతి రాజశేఖర్, కోశాధికారి కృష్ణ మోహన్‌గౌడ్‌లు కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించారు. జర్నలిస్టుల సంక్షేమార్థం సెంట్రల్ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కరోనాకు ముందు అమలులో ఉన్న రైల్వే రాయితీని పునరుద్ధరిస్తూ రైల్వే ప్రయాణ రాయితీని 50శాతం నుంచి 100శాతానికి పెంచాలని కోరారు. మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రకటించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు టి. సురేందర్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్, కుమురంభీం జిల్లా కార్యదర్శి పర్వతి రాజశేఖర్ పాల్గొన్నారు.



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

## వరద బాధితుల పట్ల

# నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- బీజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్**

మంచిర్యాల,ప్రభాతవార్త

మంచిర్యాల పట్టణంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో శుక్రవారం రోజున బీజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, బీజేపి నాయకులు ఇంటింటికి వెళ్లి వరద బాధితులను కలిశారు. ఇప్పటి వరకు తమకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఎమ్మెల్యే దివాకర్ రావు కనీసం తమను పట్టించుకున్న పాపాన పోవలేదని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ వరదలు వచ్చి మూడు వారాలు దాటిన మంచిర్యాల జిల్లాలో ఉన్న వరద బాధితుల బ్యాంక్ ఖాతాలో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా జమ చేయలేదని అన్నారు. కనీసం ఇప్పటి వరకు ఎంత నష్టం జరిగిందని అధికారులు సర్వే కూడా చేయకుండా పేద ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నరని



అన్నారు. పక్క అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, రేఖానాయక్ ముఖ్యమంత్రిని కలిసి అసెంబ్లీలో వరద బాధితులు, పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేస్తే మన మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు మాత్రం ఇంత వరకు ముఖ్యమంత్రిని కలవకుండా కాలయాపన చేస్తూ బాధితులను ఆదుకోవాలనే సోయం కూడా ఈ ఎమ్మెల్యేకు లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వరద బాధితుల కుటుంబాల ఇండ్లకు వెళ్లి సర్వే నిర్వహించి వరద బాధితులను తక్షణమే 10 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని , జిల్లాకు 5 కోట్ల రూపాయల వరద ప్యాకేజి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్, హరికృష్ణ, తదితర బీజేపి నాయకులు నాయకులు పాల్గొన్నారు.



## గురుకుల బాలుర పాఠశాలలో ఫుడ్‌పాయిజన్

**- ఇద్దరి విద్యార్థుల పరిస్థితి విషయం**

మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని గురుకుల బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం సాయంత్రం టీ స్నాక్స్ తిన్న తర్వాత విద్యార్థులు తీవ్ర కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలతో ఇబ్బందులు పడ్డారు. దీంతో ఇది గమనించిన పాఠశాల యాజమాన్యం వారిని మెరుగైన చికిత్స నిమిత్తం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. వారిలో 40 మంది పరిస్థితి నిలకడగా ఉండగా మరో ఇద్దరి పరిస్థితి కొంచం విషమంగా ఉన్నట్లు సమాచారం.

## సమస్యలకు నిలయంగా మారిన ట్రిపుల్ ఐటీ బాసర

ముధోల్,ప్రభాతవార్త

నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ఐటీ కళాశాలలో ఏదో ఒక వివాదంలో నిలుస్తునే ఉంది. మొన్న ఫుట్ పాయిజనింగ్, నిన్న జ్వరాలు, నేడు వంట శాలలో స్నానాలు ఏదో ఒక రకంగా బాసర ట్రిపుల్ ఐటి వివాదాలకు కేంద్ర బిందువైంది. అసలుకే ఆహారం పాయిజన్ కావడంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయం విధితమే. ఇతే తరుణంలో అసలుకే వర్షాకాలం కావడంతో వంట గదిలో అత్యంత జాగ్రత్తల మధ్య ఉండవల్సిన తరుణంలో వంట మనుషులు కొందరు స్నానం చేస్తున్న వీడియో బయటికి వైరల్ కావడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఒకింత అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఎంతో చారిత్రాత్మకమైన సాంకేతిక విజ్ఞానంతో కూడుకునన కళాశాలలో సమస్యలకు కేంద్ర బిందువు అవుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరగడం చాలా బాధాకరం, ఉన్నతాధికారులు స్పందించి ఆహారం విషతుల్యం కాకుండా విద్యార్థుల ఆరోగ్య భద్రత మరియు వంట గదిలో తగు సూచనతో కూడుకున్న మంచి ఆహారాన్ని ఇవ్వాల్సిన కాంట్రాక్టర్ స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాద్యత ఎంతైనా ఉందని విద్యార్థు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

మంచిర్యాల, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల ఐబి చౌరస్తాలో పెరిగిన నిత్యావసర ధరలు, రికార్డ్ స్థాయిలో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, వరద ముంపు బాధితులకు ఆర్థిక సహాయం ఇవ్వాలని, ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, అగ్నిపథ్ అంశం, నిత్యావసర ధరలపై జీఎస్టి పెంపు తదితర అంశాలపై నిరిస్తూ ధర్నా కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ మంత్రి బోడ జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే సంజీవరావు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

ముధోల్,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని వరలక్ష్మి వ్రతం పూజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. వ్రత పూజల్లో ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. వరలక్షిన పూ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, పాఠశాల అధ్యక్షుడు కొండావార్ సంజీవ్, కార్యదర్శి కంది మానాజి, ప్రధానాచార్యులు సారధి రాజు, అకాడమిక్ ఇంచార్జి స్వప్న వర్మ, మహిలలు, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త





## అనుమానాలుంటే టెస్టులతో నివృత్తి చేసుకోండి

లోకేశ్వరం, ప్రభాతవార్త

జలుబు, దగ్గు, తేలికపాటి జ్వరం, తీవ్రమైన తలనొప్పి తదితర లక్షణాలు ఉన్నట్లయితే కరోనా, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేయించుకుని వ్యాధుల పట్ల అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ మహేష్ అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున పలువురు మండల వాసులకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రతతో పాటు తినే ఆహారం పట్ల జాగ్రత్తలు పాటించాలని ఏవైనా ఆరోగ్య సమస్యల ఉన్నట్లయితే పిహెచ్‌సికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ మీనా కుమారి, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్లు రాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

## వరిలో జీవ ఎరువుల వినియోగంపై ప్రదర్శన

పెంబి,ప్రభాతవార్త

జీవ ఎరువుల వినియోగంతో వ్యవసాయంలో సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించుకోవచ్చుని ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఇటిక్యాలకు చెందిన రైతు చంద్రబాన్ యొక్క వ్యవసాయ క్షేత్రంలో వరినారును భాస్వరం కలిగించే జీవ ఎరువులతో శుద్ధి చేసుకునే విధానంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పిఎస్‌బి అనే జీవ ఎరువును విత్తన శుద్ధి చేయుట ద్వారా, పశువుల ఎరువుతో కలిపి దుక్కిలో వేయుట, ఇసుకలో కలిపి పొలంలో చల్లుకొనుట మరియు నారువేర్లకు పట్టించే విధానాలలో వినియోగించుకోవచ్చుని తెలిపారు. నాట్లు వేసుకునే ముందు ఒక 5 లీటర్ల నీటిలో పావు లీటరు పీఎస్‌బి మందును కలిపి నారును ఈ ద్రావణంలో పది నిమిషాలు ఉంచి నాట్లు వేసుకుంటే మంచి ఫలితాలను పొందవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలియన్స్ ఫీల్డ్ కోఆర్డినేటర్ మహేందర్, రైతులు చంద్రబాన్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శిస్తున్న ఏఈఓ రాజ్‌కుమార్

# నస్పూర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

*** మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు * 11వ వార్డులో స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**

నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి, సుందరీకరిస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం నస్పూర్ మున్సిపాలిటీ 11వ వార్డు ఖబరస్తాన్ ప్రాంతంలో 3 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ 11వ వార్డులో స్థానిక ప్రజల సౌకర్యార్థం 50 లక్షల రూపాయల వ్యయంతో శాదీఖాన నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. అతి త్వరలో అర్హులైన వారికి వృద్ధాప్య పింఛన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. తోళ్ళవాగు నుండి రసూల్‌పల్లి వరకు 59 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన నస్పూర్ మున్సిపాలిటీలో సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి, ఎమ్మెల్యే, మున్సిపల్ సాధారణ నిధులతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి స్థలాలో ఇండ్లు నిర్మించుకున్న పలువురికి పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఖబరస్తాన్ ప్రాంతంలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం, శాదీఖాన నిర్మాణ త్వరలో ప్రారంభం కాబోవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాస్, 11వ వార్డు కౌన్సిలర్ జబీన్ భేగం, మున్సిపల్ మేనేజర్ రమేష్, తెరాస పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు వంగ తిరుపతి, అన్నపూర్ణ, లక్ష్మి, కుమార్, మహేష్, మాజీ ఎంపిటిసి హైమద్, నాయకులు నడిపెల్లి విజిత్ రావు, గర్నె రామస్వామి, భీమయ్య, చెల్ల విక్రమ్, దగ్గుల మధు, కాటం రాజు, బేర లక్ష్మణ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులపై కళాజాత ప్రదర్శన ద్వారా అవగాహన



జైనూర్, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సారధి కళాజాత బృందం సభ్యులు ప్రజలకు రోగాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్యాధికారి సూచనలో గ్రామ గ్రామాన ఆటలు, పాటల ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు కళాజాత బృందం టీం లీటర్ రాముల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రాజ తిరుపతి, గొడిసెల బాపు, వెల్తురు పోశం, సోమశేఖర్, మురళి, మోహన్‌నాయక్, పురుషోత్తం, బాలు, మారుతి, శిరీష, సంధ్య నాగలక్ష్మి, వెన్నెల , తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



జైనూర్, ప్రభాతవార్త

మండలంలోని గౌరి గ్రామానికి చెందిన మడావి పొచిరాం (26) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ మదూకర్ తెలిపిన వివరాల ప్రకారం. పొచిరాం గత కొంత కాలంగా మద్యానికి అలవాటు పడగా అతనికి కడుపులో మంట ఉండేది కుటుంభీకులు అతనికి ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించిన నయం కాలేదు. ప్రతిరోజు మాదిరిగా భార్య సోనిబాయి చేనుకు వెళ్లగా పొచిరాం ఇంట్లో నిల్వ ఉన్న పురుగుల మందు తాగాడు. విషయం గమనించిన కుటుంభీకులు చికిత్స కోసం జైనూర్ దవాఖానాకు తరలించారు. పరిస్థితి విషమించి మృతిచెందినట్లు భార్య సోనిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి

**- సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్‌కుమార్**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

లక్షెట్టిపేట కోర్టు పరిధిలో చాలాకాలంగా పెండింగ్ ఉండి ఇరువైపులా రాజీపడే అవకాశం ఉన్న అత్యధిక కేసులు లోక్ అదాలత్ పరిష్కారం అయ్యేలా చూడాలని లక్షెట్టిపేట సీనియర్ సీవిల్ జడ్జి ఉదయ్ కుమార్ న్యాయవాదులకు సూచించారు. లక్షెట్టిపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాలులో శుక్రవారం జాతీయ లోక్ అదాలత్‌పై న్యాయ వాదులు పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఈనెల 13న న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వరనంయలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నందున పెండింగ్ ఉన్న కేసులు అధిక సంఖ్యాంలో పరిష్కారం జరిగేలా చూడాలని న్యాయవాదులను పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పాల్ సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ఉపాధ్యాక్షుడు గాండ్ల సత్యనారాయణ ఏజిపి, జి. పద్మ , సీఐ కరిముల్లా ఖాన్ లక్షెట్టిపేట , హాజీపూర్ దండెపల్లి జన్నారం మండలాల ఎస్ఐలు చంద్రశేఖర్ ఉదయ్ కిరణ్ సాంబమూర్తి సతీష్ న్యావాదులు రాజేశ్వర్‌రావు అక్కల శ్రీధర్, ఎన్. రవీందర్, ఆవునూరి సత్తయ్య సత్యాగౌడ్, ఎస్‌కె తాజోద్దీన్, రెడ్డిమల్ల ప్రకాశం, కుడెల్లి అశోక్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త





## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**- సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పార్టీ నాయకులు**

నస్పూర్, ప్రభాతవార్త

ఈ నెల 7,8 తేదీలలో మంచిర్యాలలోని భవన నిర్మాణ సంఘం భవనంలో జరిగే సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పార్టీ తెలంగాణ రాష్ట్ర తృతీయ మహా సభలను విజయవంతం చేయాలని పొలిట బ్యూరో సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సౌర యాదవ్ తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ విలేకరులతో మాట్లాడుతూ 1990లో నూతన ఆర్థిక విధానంతో అనేక ఇబ్బందులు వచ్చాయని, కార్పోరేట్ వ్యవస్థ లాభపడి సామాన్య ప్రజానీకం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో విద్యా, వైద్యం సామాన్యులకు అందడం లేదని, నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుందని అన్నారు. పలు సమస్యలపై రాష్ట్ర మహాసభలలో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, కేంద్ర కమిటి సభ్యులు మొలుగూరి సైదయ్య, అచల భారత విప్లవ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ తాటికొండ రమాదేవి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**– మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్**

జన్నారం, ప్రభాతవార్త

మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం నాడు ఆకస్మికంగా పర్యటించి గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం, పారిశుధ్య పనులు, మన ఊరు మన బడి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతిరోజు వర్షాలు కురవడంతో డ్రైనేజ్‌లో నీరు నిలవకుండా చెత్త చెదారం తీసివేయాలని, పారిశుధ్య పనులపై అశ్రద్ధ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కల సంరక్షణను ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపిడివో అరుణా రాణి, ఎంఈవో విజయ్ కుమార్, ఎంపివో రమేష్, ఏపివో, ఈసి తదితరులు పాల్గొన్నారు.



# ఇదేమి పాఠశాల నిర్వహణ..

● ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి ● మార్లవాయి ఆశ్రమం తనిఖీ, హెచ్‌ఎం, వార్డన్‌లపై ఫైర్
● తీరు మార్చుకోవాలని హెచ్చరిక ● గుస్సాడి నృత్యాల ప్రారంభం

జైనూర్,ప్రభాతవార్త

మండలంలోని మార్ల వాయి గ్రామంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలను ఐటిడిఏ పీఓ శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ అస్తవ్యస్థంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేస్తు వార్డన్, హెచ్‌ఎంలను మందలించారు. తీరు మార్చుకోవాలని లేని పక్ష్యంలో చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గిరిజన సంక్షేమశాఖ ఆద్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమాలు, ఆయా పాఠశాలల్లో 7వ తరగతి నుండి గుస్సాడి నృత్యాలు నేర్పించే కార్యక్రమం నిర్వహిస్తుండగా మార్లవాయిలో ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంబించేందుకు ఐటిడిఏ పీఓ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డి విపరీతం పెరిగి ఉండగా, మురుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండి కంపు వాసన ఉండటాన్ని అసహానం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. వార్డన్ ,హెచ్‌ఎంలు స్థానికంగా ఉంటు పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమం అయిన గుస్సాడి నృత్యాల తరగతిని ప్రారంభించారు. కళాకారులకు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ చైర్మన్ కనక లక్కెరావు, పద్మశ్రీ కనక రాజు, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్, గ్రామస్థులు ఉన్నారు.


మార్లవాయి పాఠశాలలో మరుగుదొడ్లు, గ్రౌండ్, పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి


మార్లవాయి పాఠశాలలో మాట్లాడుతున్న ఐటిడిఎ పీవో వరుణ్‌రెడ్డి



కళాకారులకు దస్తులు పంపిణి చేస్తున్న ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి

# గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా..

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దహెగాం మండలంలోని పెసరకుంట గ్రామస్థులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామస్థులు గత నెలలో కురిసిన వర్షానికి పెద్దవాగు నిటితో గ్రామ పూర్తిగా మునిగి పోయిందని, దీంతో తామంతా రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 190 కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, తామంతా ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నామని, తమను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి సమస్య తీవ్రత తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. పునరావాసం కల్పించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలోగ్రామస్థులు శంకర్, స్వామి, నారాయణ, ప్రశాంత్‌కుమార్, మల్లేష్, నాందేవ్, అనిల్, గణపతి, రాజేశ్వర్, వీరితో పాటు మరికొంత మంది గ్రామస్థులు ఉన్నారు.



## కిడ్నాప్ కలకలం

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి కిడ్నాప్ కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే జన్నారం మండలం మొర్రిగూడెం గ్రామానికి చెందిన కోట నాగేష్ (24), సిద్దిపేట జిల్లా పాతుర్ గ్రామానికి చెందిన డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న గుర్రాల లక్ష్మి ప్రేమించుకొని జన్నారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో జూలై 29వ తేదీన పెళ్లి చేసుకున్నారు. ఈ ప్రేమ వివాహం జీర్ణించుకోలేని యువతి తల్లిదండ్రులు శుక్రవారం నాడు ఉదయం 5.30 గంటల సమయంలో యువతి తల్లిదండ్రులు కోట నాగేష్ ఇంట్లోకి చొరబడి అతనిపై దాడి చేసి తీసుకెళ్లారు. వెంటనే కోట నాగేష్ 100 డయల్ నంబర్‌కు ఫోన్ చేసి కంప్లైంట్ ఇవ్వడంతో జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ యువతిని కిడా న్నప్ చేసి తీసుకెళ్తున్న వాహానాలను వెంబడించి పట్టుకుని, యువతిని కిడ్నాప్ చేసిన తల్లిదండ్రులు, వారికి సహాయం చేసిన సుమారు 23 మందిని అరెస్ట్ చేశారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్

వార్త



## దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

- కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం సీఐ నాగరాజు, ఎస్ఐ సోనియా ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలా వరకు అసాంఘీక కార్యకలాపాలు తగ్గుతాయని, ఒక్క సీసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామంలో యువత అనవసరంగా అర్థరాత్రి వరకు తిరగవద్దని, అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకోవాలని సూచించారు. మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఉండడం శుభపరిణామమని, గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, దొంగతనాలు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయ సహకారాం అందించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, ప్రదానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం గౌరి, ఆశా వర్కర్ భారతి, నాయకులు అశోక్, బాబూల్, గోపి, గోపాల్, విలాస్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వాడకంపై అవగాహన

దహెగాం,ప్రభాతవార్త

మండలంలోని చిన్నరాస్పల్లి గ్రామంలో శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఎరువుల వాడకంపై ఏఈఓ సుస్మిత రైతులకు అవగాహన కల్పించారు. పత్తిపంటలో ఎరువులు వేసేటప్పుడు పలు దఫాలుగా వేయాలని సూచించారు. ఎకరానికి 114 కిలోల యూరియా, 40 కిలోల పొటాస్, పత్తి వేసిన 20,40,60,80 రోజులలో వేయాలని పేర్కొన్నారు. తక్కువ మోతాదులో వేయడం ద్వారా ఎరువు వృధా కాకుండా మొక్కకు అందుతున్నారు. కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదని, సూటి ఎరువుల వాటకం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

# ఘనంగా వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** దేశ భక్తి పెంపొందే విధంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలు పై కలెక్టర్ చాంబర్‌లో వజ్రోత్సవాల కమిటి బాద్యులతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రజల్లో అడుగడుగన దేశభక్తి భావన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు అదేశించారు. స్వాతంత్ర్య పోరాట సూర్పిని ప్రజలందరిలో మేల్కొలిపేలా సమున్నతంగా అంగరంగా వైభవంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. దేశానికి 75ఏళ్లు పూర్తివుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య వజ్రోత్సవ దిసప్తాహన్ని ఘనంగా నిర్వహించున్నదని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ నెల 8నుండి 22వరకు నిర్వహించే కార్యక్రమాలు విజయవంతంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యేల అదికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతియా



జెండా ఎగరాలి ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, ఆర్డిఒ శ్రీనివాస్ రావు, ఎమ్మార్వో విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం





**- దాదాపు 2 లక్షల ఆదాయం**

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను కరీంనగర్ పోలీసులు శుక్రవారం బహిరంగ వేలం వేశారు. నగరంలోని సిటీ పోలీసు శిక్షణ కేంద్రంలో ఈ వేలాన్ని నిర్వహించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో అన్‌క్లెయిమ్డ్ వెహికిల్స్‌తో పాటు చాలా రోజులుగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న 26 మోటార్ సైకిళ్లను వేలం వేయగా 2.06 లక్షల ఆదాయం వచ్చినట్లు సిపి సత్యనారాయణ తెలిపారు. ఈ వేలంలో దాదాపు 40 మంది కొనుగోలు దారులు పాల్గొన్నారని, వేలం వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజనాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌పెక్టర్లు తిరుమల్, నాగార్జున రావు తదితరులున్నారు.

# వజ్రోత్సవాలలో కవిసమ్మేళనంలో కవితలకు ఆహ్వానం

**- అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో 16 ఆగస్టు 2022న సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనుటకు కవుల నుంచి దేశభక్తి పూరితమైన కవితలను ఆహ్వానిస్తున్నామని, కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు తమ కవితలు/పద్యాలు 20 పంక్తులు మించకుండా ఉండాలన్నారు. కవితాంశము: 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని దేశభక్తిపూరితమైన కవితాంశం ఉండాలని, తమ కవితలను ఆగస్టు 13 సాయంత్రం 5 గంటలలోగా 9848255525



మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని , తర్వాత పంపిన కవితలు పరిగణించబడవు అన్నారు. కవులు తమ కవితలను పంపిచేటప్పుడు వాట్సాప్‌లో టైప్ చేసి పంపాలి లేదా రాత స్పష్టంగా అర్ధమయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. కవితల ఎంపికలో గంద్ర లక్ష్మణరావు ఆద్వర్యంలో వేసిన 5 గురు సభ్యుల కమిటీదే తుది నిర్ణయమని తెలిపారు. ఎంపికైతే వాట్సాప్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# సకాలంలో ఎఫ్‌సిఐకు రైస్ మిల్లర్లు బియ్యం సరఫరా చేయాలి

**- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**- రైస్ మిల్లుల మిల్లింగ్ ప్రారంభంపై నివేదిక తయారు చేయాలి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత ఆహార సంస్థకు జిల్లా నుంచి సకాలంలో రైస్ మిల్లర్లు బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. కస్టం మిల్లింగ్ రైస్ అంశంపై శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధించిన అధికారులు, రైస్ మిల్లర్లతో ఆయన రివ్యూ నిర్వహించారు. జిల్లాలో 3.95లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇప్పటి వరకు 82వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేశామని, మరో 1.82లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం భారత ఆహార సంస్థకు సరఫరా చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మిల్లింగ్ రైస్ కొనుగోలు చేసేందుకు అనుమతించిన నేపథ్యంలో జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు త్వరగా ప్రారంభమయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్లను





కోరారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో భారత ఆహార సంస్థ బియ్యం సేకరణ ఎలా జరుగుతోంద... అదేవిధంగా పెద్దపల్లిలో సైతం జరగాలని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భారీ వర్షాల నేపథ్యంలో కొంత పరిగణలోకి తీసుకోవాలని, ఎఫ్‌సిఐ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రతి రోజూ రైస్ మిల్లులలో 3 షిఫ్టుల్లో మిల్లింగ్ జరగాలని, 198 రైస్ మిల్లులను త్వరగా ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్లులు వారం రోజుల్లో పూర్తి స్థాయిలో ప్రారంభం కావాలని, రైస్ మిల్లులో మిల్లింగ్ ప్రారంభ వివరాలపై నివేదిక తయారు చేసి అందజేయాలని అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తోట వెంకటేష్, రైస్ మిల్లుల యాజమానులు, సంబంధించిన అధికారులు తదితరులున్నారు.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించాలి

**- చెంజర్ల, ఖాదర్‌గూడెం భూనిర్వాసితులు మంత్రికి వినతి**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ నుంచి వరంగల్ నేషనల్ హైవే 563 భూ సేకరణలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు సరైన నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ చెంజర్ల ఎన్‌హెచ్ 563 భూ నిర్వాసితులు శుక్రవారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. మంత్రి స్పందిస్తూ కలెక్టర్ కర్ణన్‌తో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ మానకొండూర్ మండలంలోని చెంజర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో భూములకు గుంటకు 63 వేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తున్నారని తహసీల్దార్ కార్యాలయంలో జాబితా ప్రకటించారని అన్నారు. మార్కెట్ ధర ప్రకారం ఇండ్ల స్థలాలకు గుంటకు 8 నుంచి 10 లక్షలు, వ్యవసాయభూములకు గుంటకు 4 నుంచి 6 లక్షల వరకు విలువ ఉందని, దాని ప్రకారమే నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. భూ సేకరణ సర్వేలో వివరాలు చాలా వరకు నమోదు చేయలేదని, నష్టపరిహార జాబితాలోనూ లోపాలున్నాయని తెలిపారు. చెంజర్ల ఎన్‌హెచ్ 563 రీ సర్వే జరపించి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. రత్నాకర్, రామకృష్ణ, సర్పంచ్ బొల్ల వేణుగోపాల్, ఎంపిటిసి గణేశ్, లవయ్య, గౌస్, వీరస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, హరిశంకర్, సంపత్, రాధిక, సరోజన, తిరుపతి, బాపురెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య, హరిశంకర్, సంపత్, రాధిక, సరోజన, తిరుపతి, బాపురెడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.

# వ్యాధులను దరిచేరనీయొద్దు

మొదటి పేజీ తరువాయి

**- పారిశుధ్య నిర్వహణను నిర్లక్ష్యం చేయొద్దు**

**- లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి - అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**



ఎంపీపీ కేతిరెడ్డి వనితతో కలిసి హరితహారం, ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలో ఈ ఏడాది నాటాల్సిన మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉందన్నారు. వ్యాధులు దరిచేరకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మహాత్మానగర్‌లో పారిశుధ్య పనులకు తనిఖీ చేశారు. ఇంటింటికీ వెళ్లి నిల్వ నీటిని తొలగించాలని సూచించారు. అన్ని గ్రామల్లో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మురికి కాలువలు స్టిల్స్ తీయడం, దోమల మందు పిచికారీ, చెత్తకుప్పల తొలగింపు, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు పాలక వర్గం సహకారంతో చేయించాలన్నారు. డెంగీ జ్వరాలు, సీజనల్ వ్యాధులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ కాచి వడబోసిన నీటినే తాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా వైద్యాధికారి జువేరియా, ఎంపీడోఓ రవీందర్‌రెడ్డి, ఎంపీవో కిరణ్‌కుమార్, సర్పంచ్ శ్రీవాణి, ఉపసర్పంచ్ వార్డు సభ్యురాలు స్వాతి, పంచాయితీ కార్యదర్శి ప్రణీత్, మండల వైద్యాధికారి, అంగన్వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.